www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 133 | శుక్రవారం | 28 - 03 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజిలు : 8 | వెల : 4

## జగన్మోహన్ రెడ్డితోనే మాదిగలు..



3

## బంగారం స్మగ్లింగ్ కేసులో రన్యారావుకు బెయిల్ నిరాకరణ



తొలిఅడుగు, : బంగారం స్మగ్లింగ్ కేసులో అరెస్టయిన కన్నడ నటి రన్యా రావు కు మరోసారి ఎదురుదెబ్బ తగిలింది. ఈ కేసులో రన్యారావుకు బెంగళూరులోని 64వ సీసీహెచ్ సెషన్స్ కోర్టు బెయిల్ నిరాకరించింది. బంగారం స్మగ్లింగ్

2

## మంత్రి సీతక్క భావోద్వేగం.. అసలు కారణమిదే..



తొలిఅడుగు, : మహబూబాబాద్ : మంత్రి సీతక్క భావోద్వేగానికి గురయ్యారు. తన భర్త, ఆదివాసీ లిబరేషన్ టైగర్ వ్యవస్థాపకుడు కుంజా రాము 20వ వర్ధంతి సభ ఇవాళ(గురువారం) జరిగింది. ఈ సభలో సీతక్క భావోద్వేగానికి గురయ్యారు. అరుణోదయ విమలక్కను హత్తుకున్ని మంత్రి సీతక్క కంటతడి పెట్టుకున్నారు. కొత్తగూడ మండలం మోకాలపల్లి గ్రామంలో ఈ ఘటన జరిగింది. సీతక్క కంటతడి పెట్టడంతో మంత్రి కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు ఓదార్చారు. అమరవీరుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు మూలమని అన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖ



తొలిఅడుగు, న్యూఢిల్లీ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి గురువారం నాడు లేఖ రాశారు. భవిష్యత్ తరాల అవసరాల కోసం భూముల వేలాన్ని ఆపేయాలని లేఖలో కోరారు. ప్రభుత్వ ఆర్థిక సమస్యల పరిష్కారానికి భూములను వేలం వేయొద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. పర్యావరణానికి ఉపయోగపడే భూములను ప్రభుత్వ నిర్వహణ , అప్పుల కోసమో వేలం వేయొద్దని సూచించారు. పర్యావరణాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని.. అందుకోసం ఈ

2

## కొత్త పంబన్ వంతెనను జాతికి అంకితం చేయనున్న మోదీ..



తొలిఅడుగు,, : పంబన్ కొత్త రైల్వే వంతెన త్వరలోనే అందుబాటులోకి రానున్నది. ఏప్రిల్ 6న రామనవమి సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ తమిళనాడులో పర్యటించ నున్నదారు. ఈ సందర్భంగా వంతెనను జాతికి అంకితం

2




# కక్ష సాధించే వాడిని కాదు

- ☐ పదేళ్లలో బీఆర్ఎస్ రుణమాఫీ రూ.16,908 కోట్లే
- ☐ పది నెలల్లో రూ.20,616 కోట్లు మాఫీ చేశాం
- ☐ పదేళ్ల పాలనను మా పది నెలలతో పోల్చండి
- ☐ అభినందించాల్సింది పోయి కడుపులో కత్తులా?
- ☐ కేటీఆర్... గుంటూరు తెలివితేటలొద్దు
- ☐ బడ్జెట్‌పై చర్చలో సీఎం రేవంత్ తీవ్ర వ్యాఖ్యలు

తొలిఅడుగు, హైదరాబాద్ : తనది కక్ష సాధించే మనస్తత్వమే అయితే మొత్తం కేసీఆర్ కుటుంబం ప్రస్తుతం చర్లపల్లి జైల్లో ఉండేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. గురువారం బడ్జెట్‌పై చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి కక్ష, పగ, ప్రతీకారాలకు పోతున్నారని బీఆర్ఎస్ నేత కేటీఆర్ చేసిన ఆరోపణలపై సీఎం తీవ్రంగా స్పందించారు. తాము నిజంగా కక్ష సాధింపునకు పాల్పడితే బీఆర్ఎస్ నాయకులు అసెంబ్లీలో కూర్చుని నోటికొచ్చినట్లు మాట్లాడేవారు కాదని వ్యాఖ్యానించారు. తనను ఉంచిన చంచల్‌గూడ జైల్లోనో, చర్లపల్లి జైల్లోనే ఉండేవారని అన్నారు. "డ్రోన్ ఎగరేస్తే రూ.500 జరిమానా విధిస్తారు. బీఆర్ఎస్ వాళ్లు అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఎంపీనని కూడా చూడకుండా నన్ను చర్లపల్లి జైల్లో పెట్టారు. కరడు గట్టిన నేరగాళ్లను బంధించినట్లు బంధించారు. 16 రోజులపాటు కంటికి మనిషి కనిపించకుండా నక్సల్స్‌ను ఉంచే డిటెన్షన్ సెల్లో ఉంచారు. ఆ కోపాన్ని కూడా బిగపట్టుకున్నా తప్ప కక్ష సాధింపునకు పాల్పడలేదు. జైల్లో రాత్రంతా లైట్లు ఆన్‌లో పెట్టి ఒక్క రాత్రి కూడా పడుకోకుండా చేశారు. దీపాల వెలుగుకు బల్లులు, పురుగులు వచ్చి

2

## భారతీయులకు షాక్..

- భారీగా వీసా అపాయింట్‌మెంట్లను రద్దు చేసిన అమెరికా




తొలిఅడుగు, : భారత్ లోని అమెరికా దౌత్య కార్యాలయం భారతీయులకు షాకిచ్చింది. తాజాగా భారీ సంఖ్యలో వీసా అపాయింట్‌మెంట్లను రద్దు చేసింది. భారతీయులకు షాక్.. భారీగా వీసా అపాయింట్‌మెంట్లను రద్దు భారత్ లోని అమెరికా దౌత్య కార్యాలయం భారతీయులకు షాకిచ్చింది. తాజాగా భారీ సంఖ్యలో వీసా

2

## యూపీలో దారుణం..

- నలుగురు పిల్లల గొంతు కోసి ఆత్మహత్య చేసుకున్న తండ్రి



తొలిఅడుగు, : ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో దారుణం చోటు చేసుకుంది. ఓ తండ్రి తన నలుగురు పిల్లల్ని అతి కిరాతకంగా గొంతుకోసి చంపేశాడు . ఆపై అతడు ఆత్మహత్య చేసుకున్నాడు. షాజహాన్‌పుర్ ప్రాంతంలో బుధవారం రాత్రి ఈ ఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మన్పుర్ చచారి గ్రామానికి చెందిన రాజీవ్ కుమార్ (36)కు ముగ్గురు ఆడపిల్లలు స్మృతి (13), కీర్తి (9), ప్రగతి

2

## రుణాలు ఎగ్గొట్టేందుకు భర్తలు మరణించినట్లుగా నమ్మించేందుకు భార్యలు యత్నం..



తొలిఅడుగు, లక్నో: బ్యాంకు రుణాలు ఎగ్గొట్టేందుకు కొందరు మహిళలు ప్రయత్నించారు. తమ భర్తలు మరణించినట్లుగా నకిలీ డెత్ సర్టిఫికెట్లు సమర్పించారు. (%ఝఎఅఅస్త్ర ష్ట్రబంఝఅనం%' %నమ్ఫ్ష్ట్ర%) అయితే ఆ మహిళల భర్తలు బతికే ఉన్నట్లు బ్యాంకు సిబ్బంది తెలుసుకున్నారు. ఈ మోసంపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో నలుగురు మహిళలను అరెస్ట్ చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. గ్రామీణ, సెమీ అర్బన్ ప్రాంతాల్లోని మహిళలు స్వయం ఉపాధి పొందేందుకు ఒక బ్యాంకు రుణాలు మంజూరు చేసింది. నిబంధనల ప్రకారం లబ్ధిదారుని భర్త చనిపోతే మిగిలిన రుణ వాయిదాలు మాఫీ చేస్తారు. అలాగే గతంలో చెల్లించిన వాయిదాల మొత్తాన్ని తిరిగి ఇస్తారు. కాగా, ఈ నిబంధన సాకుతో బ్యాంకు రుణాలు ఎగ్గొట్టేందుకు నలుగురు

2

## పాస్టర్ ప్రవీణ్‌కు అంతిమ వీడ్కోలు




తొలిఅడుగు, హైదరాబాద్ : రెజిమెంటల్‌బజార్, రాంగోపాల్‌పేట, నల్లకుంట, మార్చి 27(ఆంధ్రజ్యోతి): క్రైస్తవ మత బోధకుడు ప్రవీణ్ పగడాల అంతిమ కార్యక్రమాలు సికింద్రాబాద్‌లో జరిగాయి. ప్రవీణ్ పగడాల భౌతికకాయాన్ని సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ సమీపంలోని క్రైస్తవ శ్మశాన వాటికలో గురువారం సాయంత్రం

2

## బంగారం స్మగ్లింగ్ కేసులో రన్యారావుకు బెయిల్ నిరాకరణ

మొదటిపేజీ తరువాయి స్మగ్లింగ్ కేసులో అరెస్టయిన రన్యారావు మొదట బెయిల్ కోసం మెజిస్ట్రేట్ కోర్టులో పిటిషన్ వేశారు. కోర్టు తిరస్కరించడంతో ఆమె ప్రత్యేక కోర్టును ఆశ్రయించగా అక్కడ కూడా ఆమె పిటిషన్ తిరస్కరణకు గురైంది. బెయిల్ కోసం సెషన్స్ కోర్టును ఆశ్రయించాలని రన్యారావు న్యాయవాదులు నిర్ణయించారు.

దీంతో ఆమె బెయిల్ కోసం బెంగళూరులోని 64వ సీసీహెచ్ సెషన్స్ కోర్టును ఆశ్రయించింది. బెయిల్ పిటిషన్‌పై విచారణ చేపట్టిన కోర్టు రెండు రోజుల క్రితం వాదనలు విన్నది. ఈ సందర్భంగా బంగారం అక్రమ రవాణా కేసుకు సంబంధిం డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (%ణ=×%) కోర్టుకు కీలక విషయాలను వెల్లడించింది. విదేశాల్లో బంగారం కొనుగోలు చేసేందుకు ఆమె హవాలా మార్గంలో లావాదేవీలు జరిపిన డబ్బులను ఉపయోగించినట్లు డీఆర్ఐ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఈ విషయాన్ని విచారణ సమయంలోనూ నటి రన్యారావు అంగీకరించినట్లు కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. నటితో పాటు డీఆర్ఐ తరఫున వాదనలు విన్న కోర్టు మార్చి 27కి తీర్పును రిజర్వ్ చేసింది. ఈ మేరకు నటికి బెయిల్ నికారిస్తూ ఇవాళ తీర్పు వెలువరించింది. మార్చి 3న దుబాయి నుంచి వచ్చిన రన్యారావు నుంచి రూ.12.56కోట్ల విలువైన బంగారాన్ని డీఆర్ఐ స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. ఆ తర్వాత నటిని అధికారులు అదుపులోకి తీసుకొని విచారించారు. ఆమె నివాసంలో సోదాలు నిర్వహించగా.. అధికారులు రూ.2.06కోట్ల విలువైన బంగారు ఆభరణాలు, రూ.2.67కోట్ల విలువైన కరెన్సీని స్వాధీనం చేసుకున్నారు.

## కొత్త పంబన్ వంతెనను జాతికి అంకితం చేయనున్న మోదీ..

మొదటిపేజీ తరువాయి చేయనున్నారు. రైల్వే వంతెనను ప్రారంభించి రామేశ్వరం రామనాథ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేయనున్నారు. 2.5 కిలోమీటర్ల పొడవైన ఈ పంబన్ వంతెన.. భారత ప్రధాన భూభాగంతో రామేశ్వరం దీవ్వాన్ని కలుపుతుంది. బ్రిటీష్ కాలంలో నిర్మించిన వంతెనపై రైలు ప్రయాణించేందుకు 25 నుంచి 30 నిమిషాల సమయం పట్టగా.. సరికొత్తగా నిర్మించిన వంతెనపై కేవలం ఐదు నిమిషాల్లోనే దూసుకెళ్లనున్నది. ఆసియాలోనే తొలిసారిగా వర్టికల్ లిఫ్ట్‌ను వంతెనను రైల్వేశాఖ నిర్మించింది. పాత పంబన్ బ్రిడ్జి స్థానంలో అందుబాటులోకి రానున్నది. పాత వంతెన 1914లో నిర్మించారు. ఈ వంతెన తప్పుపట్టి శిథిలావస్థకు చేరడంతో 2022లో మూసివేశారు. రైలు వికాస్ నిగమ్ లిమిటెడ్ (%=ఎచీూ%) రూ.535 కోట్ల వ్యయంతో నిర్మించింది. గతేడాది నవంబర్‌లో రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ రైల్వే వంతెన పూర్తయ్యిందని.. త్వరలోనే అందుబాటులోకి రానుందంటూ సమాచారం అందించారు. 1914లో నిర్మించిన పంబన్ వంతెన 104 సంవత్సరాలు రామేశ్వరాన్ని ప్రధాన భూభాగంతో అనుసంధానించిందని.. తుప్పుపట్టడం కారణంగా రాకపోకలు నిలిచిపోయాయన్నారు. దాని సమీపంలోనే కొత్త పంబన్ వంతెనను నిర్మించామన్నారు. వేగంతో పాటు సరికొత్త టెక్నాలజీని వినియోగించి వంతెనను నిర్మించామన్నారు. కొత్తగా నిర్మించిన వంతెనపై ట్రయల్స్ విజయవంతంగా పూర్తయ్యాయి. రైల్వే సేఫ్టీ కమిషనర్ వంతెనపై 75 కిలోమీటర్ల వేగంతో రైలు వెళ్లేందుకు అనుమతి ఇచ్చిందని ఆర్‌వీఎన్ఎల్ సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎన్ శ్రీనివాసన్ పేర్కొన్నారు. కొత్త వంతెనకు తుప్పు సమస్య రాకుండా మూడు పొరల పాలీసిలోక్సేన్ పెయింట్ వేశారు. దాంతో దాదాపు 58 సంవత్సరాల వరకు తుప్పు ముప్పు ఉండదు. చిన్న చిన్న మరమ్మతులు చేస్తే వందేళ్ల వరకు ఎలాంటి ఇబ్బంది ఉండదు. సముద్రంలో వేసిన దిమ్మెలకు ఇబ్బంది కలుగకుండా కేసింగ్ విధానంలో ఐరన్ చట్రాలతో కాంక్రీట్ వేశారు. వర్టికల్ లిఫ్ట్ బ్రిడ్జిలో ఒక బోల్టును వాడకపోడం విశేషం. వెల్డింగ్‌తోనే నే జోడించారు. వంతెన మొత్తాన్ని స్కాడా సెన్సర్లతో లింక్ చేయగా.. గంటకు 58 కిలో మీటర్ల వేగంతో గాలులు వీస్తే స్కాడా సెన్సార్లు ఆటోమేటిక్‌గా వంతెనను మూసివేస్తాయి. మత్స్యకారుల పడవలు, నేవీ, పోర్టుల నుంచి వచ్చే ఓడలు వంతెనను దాటాల్సి వచ్చిన సమయంలో సిబ్బంది దిమ్మెల వద్ద ఏర్పాటు చేసిన గదుల్లోకి వెళ్లి రిమోట్ ద్వారా వంతెన లిఫ్ట్‌ని ఆపరేట్ చేస్తుంటారు.

## యూపీలో దారుణం..

మొదటిపేజీ తరువాయి (7), కుమారుడు రిషభ్ (5) ఉన్నారు. బుధవారం రాత్రి వారు నిద్రిస్తున్న సమయంలో పదునైన కత్తితో నలుగురి పిల్లల గొంతు కోసి హత్య చేశాడు. అనంతరం అతను ఆత్మహత్య చేసుకున్నాడు. గురువారం ఉదయం రాజీవ్ తండ్రి పృథ్వీ రాజ్ ఇంటి తలుపులు కొట్టగా తెరవలేదు. దీంతో అనుమానం వచ్చి అతడు ఇంటిపైకప్పు పైకెక్కి మెట్ల మార్గం ద్వారా ఇంట్లోకి వెళ్లాడు. అక్కడ నలుగురు పిల్లలు, కుమారుడు మృతి చెంది కనిపించారు. వెంటనే అతను పోలీసులకు సమాచారం అందించాడు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాద సమయంలో రాజీవ్ భార్య ఇంట్లో లేదని పోలీసులు పేర్కొన్నారు. వీరి మృతికి గల కారణాలపై దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు.

## భారతీయులకు షాక్..

మొదటిపేజీ తరువాయి అపాయింట్‌మెంట్లను రద్దు చేసింది. అపాయింట్‌మెంట్ వ్యవస్థలో భారీ లోపాన్ని గుర్తించినట్లు దౌత్య కార్యాలయం వెల్లడించింది. ఈ కారణంగా ఏకంగా 2 వేల యూఎస్ వీసీ దరఖాస్తులను రద్దు చేసినట్లు ప్రకటించింది. మోసపూరిత కార్యకలాపాలతో సంబంధం ఉండటంతో వీటిని రద్దు చేసినట్లు తెలిపింది. ఈ అపాయింట్‌మెంట్లు అన్నీ 'బాట్స్' (%దీశీం%) ద్వారా వచ్చినట్లు గుర్తించినట్లు పేర్కొంది.'బాట్స్ చేసిన 2 వేల వీసా అపాయింట్‌మెంట్లను భారత్‌లోని కాన్సులర్ టీం రద్దు చేస్తోంది. మా షెడ్యూలింగ్ విధానాలను ప్రభావితం చేసే ఏజెంట్లు, ఫిక్సర్‌లను ఏమాత్రం సహించేది లేదు. ఈ అపాయింట్‌మెంట్లను రద్దు చేయడంతో పాటు.. ఆయా సంబంధిత ఖాతాలకు షెడ్యూలింగ్ అధికారాలను కూడా సస్పెండ్ చేస్తున్నాం' అని దౌత్య కార్యాలయం తన ఎక్స్ పోస్టులో పేర్కొంది. అమెరికాకు వ్యాపార, పర్యాటక, బీ1, బీ2, విద్యార్థి వీసాలకు అపాయింట్‌మెంట్ల కోసం సుదీర్ఘ సమయం వేచి ఉండాల్సిన వస్తుందన్న విషయం తెలిసిందే. వ్యక్తిగతంగా వీసా అప్లై చేసుకుంటే ఏండ్ల తరబడి వేచి చూడాల్సి ఉంటుంది. అయితే ఏజెంట్లను డబ్బు చెల్లిస్తే కేవలం నెల రోజుల్లోనే అపాయింట్‌మెంట్లు దొరుకుతాయి. ఇది చాలా కాలంగా జరుగుతున్నదే. ఏజెంట్లు కొన్నిరకాల ప్రత్యేకమైన బాట్స్‌ను ఉపయోగించి అపాయింట్‌మెంట్ స్లాట్లను బ్లాక్ చేస్తుంటారు. దీంతో వ్యక్తిగతంగా వీసాలకు అపాయింట్‌మెంట్లు చేసుకున్న వారు కూడా సుదీర్ఘ కాలం వేచి ఉండలేక ఏజెంట్లకు డబ్బులు చెల్లించి ఈ తరహాలో అపాయింట్‌మెంట్లు పొందుతుంటారు. దీని కోసం ఒక్కో వీసా దరఖాస్తుకి రూ.30 వేల నుంచి రూ.35 వేల వరకూ ఏజెంట్లు వసూలు చేస్తుంటారు. కాగా, 2023–24 (అక్టోబర్ 2023 %–% సెప్టెంబర్ 2024) ఆర్థిక సంవత్సరంలో %ఖూ ఫ్%–1 విద్యార్థి వీసాల కోసం 6.79 లక్షల దరఖాస్తులు రాగా.. వాటిలో 2.79 లక్షలు (41 శాతం) తిరస్కరించబడ్డాయి. గతేడాది 6.99 లక్షల దరఖాస్తులు రాగా 36 శాతం తిరస్కరణకు గురయ్యాయి. ఇక 2014లో వీసాల తిరస్కరణ రేటు 15 శాతంగా ఉండేది. ఇప్పుడు అది దాదాపు మూడు రెట్లు పెరిగింది. ఈ కారణంగా యూఎస్ యూనివర్సిటీల్లో చదువాలనుకునే విద్యార్థులపై తీవ్ర ప్రభావం చూపింది.

## రుణాలు ఎగ్గొట్టేందుకు భర్తలు మరణించినట్లుగా నమ్మించేందుకు భార్యలు యత్నం..

మొదటిపేజీ తరువాయి ఎగ్గొట్టేందుకు నలుగురు మహిళలు ప్రయత్నించారు. తమ భర్తలు మరణించినట్లుగా నకిలీ మరణ ధృవీకరణ పత్రాలను బ్యాంకుకు సమర్పించారు. రుణ వాయిదాలను మాఫీ చేయాలని, చెల్లించిన వాయిదాల డబ్బును తిరిగి ఇవ్వాలని కోరారు. మరోవైపు ఆ మహిళల భర్తలు బతికే ఉన్నట్లు బ్యాంకు సిబ్బంది దర్యాప్తులో తెలిసింది. దీంతో మోసానికి యత్నించిన ఆ మహిళలపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసుల పరిశీలనలో కూడా వారి భర్తలు బతికే ఉన్నట్లు తేలింది. ఈ నేపథ్యంలో నలుగురు మహిళలను అరెస్ట్ చేశారు. పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. కాగా, నకిలీ సర్టిఫికెట్లను ఎవరు, ఎలా తయారు చేశారు అన్న దానిపై కూడా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇంకా ఎవరైన మహిళలు ఇలాంటి మోసానికి పాల్పడ్డారా అన్నది ఆరా తీస్తున్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖ

మొదటిపేజీ తరువాయి 400 ఎకరాల స్థలం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. బంజారాహిల్స్ అంటే హిల్స్ లేకుండా పోయాయని, జూబ్లీహిల్స్ అంటే కొండలు లేకుండా పోయాయని చెప్పారు. గుట్టలను తీసేసి బహుళ అంతస్తుల నిర్మాణాలు కట్టేశారని కిషన్‌రెడ్డి తెలిపారు. 12వ కమర్షియల్ బొగ్గు గనుల వేలాన్ని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఈరోజు ఢిల్లీలో ప్రారంభించారు. ఇటీవలే బిలియన్ టన్ ఉత్పత్తి మైలు రాయిని కోల్ మినిస్ట్రీ చేరుకుందని తెలిపారు. ప్రపంచంలో కోల్ ఉత్పత్తిలో ఇండియా ముందుందని అన్నారు. కోల్ ఉత్పత్తి గ్రోత్ రేట్ పెరిగిందని వివరించారు. కోల్ రంగంలో ఎన్నో సంస్కరణలను మోదీ ప్రభుత్వం తీసుకువచ్చిందని చెప్పారు. దేశంలో కావాల్సిన విద్యుత్ తయారీకి కోల్ ఉత్పత్తి కీలకమని అన్నారు. కోల్ గనుల వేలం పారదర్శకంగా జరుగుతోందని చెప్పారు. 11వ కోల్‌మైన్స్ కమర్షియల్ వేలంలో అత్యధిక ఆదాయం వచ్చిందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

## కక్ష సాధించే వాడిని కాదు

చేరడంతో బలవంతంగా కళ్లు మూసుకున్నా నిద్ర వచ్చేది కాదు. దాంతో పగలు చెట్టు కింద పడుకుని నిద్రపోయే వాడిని. వాళ్ల తప్పులను దేవుడే చూస్తాడని, అంతకు అంత అనుభవిస్తారని భావించి ఊరుకున్నా. నా మీద కక్ష చూపిన వారిని దేవుడే ఆసుపత్రి పాలు చేశాడు" అన్నారు. 2015లో చంచల్‌గూడ జైల్లో ఉన్నపుడు తన బిడ్డ లగ్నపత్రిక రాసుకోవడానికి బెయిలు కోసం ప్రయత్నిస్తుంటే ఢిల్లీ నుంచి న్యాయవాదులను పిలిపించి వాదనలు చేసి అడ్డుకున్నారని గుర్తు చేశారు. రాజకీయ కక్ష సాధింపులంటే మీవి కదా అని కేటీఆర్‌ను ప్రశ్నించారు. ఇంత జరిగినా కక్ష సాధింపులకు పాల్పడకుండా విజ్ఞత ప్రదర్శించామని చెప్పారు. కేటీఆర్ సొంత పార్టీ ఆఫీసులో కొంత మందికి డబ్బులు ఇచ్చి తనను, తన కుటుంబ సభ్యులను బూతులు తిట్టించి, రికార్డు చేయించిన వారిని చెంప పగులగొట్టే శక్తి ఉన్నా సంయమనంతో వ్యవహరిస్తున్నానన్నారు. ఎవరివి కక్ష సాధింపు చర్యలో తెలంగాణ సమాజం గమనిస్తోందని వ్యాఖ్యానించారు.

- కేటీఆర్... గుంటూరు తెలివితేటలొద్దు

ఆ తర్వాత బడ్జెట్‌పై చర్చలో చివరగా ముఖ్యమంత్రి మాట్లాడినపుడు కూడా కేటీఆర్‌పై ఎదురుదాడికి దిగారు. ఇంగ్లిష్ అనేది భాషే తప్ప జ్ఞానం కాదన్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థను శాసిస్తున్న చైనా, జపాన్, జర్మనీల్లో ఉండే వారికి ఇంగ్లిష్ రాదని చెప్పారు. కేటీఆర్ నేర్చుకున్న నాలుగు ఇంగ్లిష్ ముక్కలు హెూటల్‌లో ఆర్డర్ తీసుకునేందుకు, బట్టల దుకాణంలో బట్టలు అమ్మేందుకు అక్కరకు రావొచ్చరన్నారు. గుంటూరులో చదివిన తెలివితేటలు తమ వద్ద చూపించొద్దని హెచ్చరించారు. తెలుగు మీడియంలో గ్రామీణ ప్రాంతంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని వచ్చానని, లోకల్ పరిజ్ఞానంతో పని చేస్తున్నానని చెప్పారు. గ్రామీణ ప్రాంతంలో చదువుకొని, రైతు కుటుంబం నుంచి వచ్చిన వాడు ముఖ్యమంత్రి సీట్లో కూర్చుంటే ఎందుకు కళ్లలో నిప్పులు పోసుకుంటారని ప్రశ్నించారు. ఈ ఐదేళ్ల తర్వాత రెండోసారి కూడా తామే అధికారానికి వస్తామని రేవంత్ అన్నారు. పార్టీ అధినేతగా కేసీఆర్ కుర్చీ మీద కేటీఆర్, హరీశ్ కన్నేయడం భావ్యం కాదని వ్యాఖ్యానించారు.



కుటుంబంలో పెద్ద దిక్కు ఉంటేనే ఆ కుటుంబానికి గౌరవం ఉంటుందని, ఆయన్ను ఖతం చేసి కుర్చీలో కూర్చొనే పథకాలు వేయొద్దని సూచించారు. గతంలో నేపాల్ యువరాజు దీపేంద్ర తనకు పదవి ఇవ్వలేదనే కోపంతో కుటుంబంలో 8 మందిని ఏకే 47తో కాల్చేశారని, అలాంటి పరిస్థితులు రాష్ట్రంలో రాకుండా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి స్పీకర్‌ను కోరారు. రాష్ట్రంలో ఏ ఊరిలో పంట పండినా అది కాళేశ్వరం నీటితోనే పండిందని చెప్పే స్థాయిలో తప్పు ప్రచారం చేస్తున్నారని సీఎం మండిపడ్డారు.

## పాస్టర్ ప్రవీణ్‌కు అంతిమ వీడ్కోలు

మొదటిపేజీ తరువాయి ఖననం చేశారు. ఏపీలోని రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆస్పత్రిలో పోస్టుమార్టం అనంతరం ప్రవీణ్ పగడాల మృతదేహం గురువారం తెల్లవారుజామున సికింద్రాబాద్‌లోని సెంటినరీ బాప్టిస్ట్ చర్చికి వచ్చింది. ప్రవీణ్ పగడాలకు తుది వీడ్కోలు పలికేందుకు పెద్దసంఖ్యలో ప్రజలు, క్రైస్తవ బోధకులు చర్చికి తరలివచ్చారు. బ్రదర్ అనిల్, కేఏ పాల్, మాజీ ఎమ్మెల్సీ రాజేశ్వర్‌రావు, మైనంపల్లి హనుమంతరావు తదితర ప్రముఖులు కూడా ప్రవీణ్ భౌతికకాయానికి నివాళి అర్పించారు. ఇక, ప్రవీణ్ పగడాలకు నివాళులర్పించిన ఆయన అభిమానులు.. వీవాంట్ జస్టిస్ అంటూ నినాదాలు చేస్తూ చర్చి బయట పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. పోలీసులు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నారు. అనంతరం మధ్యాహ్నం ప్రవీణ్ పగడాల భౌతికకాయాన్ని ప్రత్యేక వాహనంలో స్మశానవాటికకు ఊరేగింపుగా తరలించి ఖననం చేశారు. ఈ అంతిమ యాత్రలో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. కాగా, తమకు ఎవరి మీద కోపం లేదని, తన భర్త ఆశయాలను కొనసాగిస్తామని పాస్టర్ ప్రవీణ్ పగడాల భార్య జెస్సీకా పగడాల విలేకరులతో అంటూ తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. ఇక, ప్రవీణ్ పగడాల మృతిని ప్రమాదంగా చిత్రీకరించేందుకు పోలీసులు యత్నిస్తున్నారని కేఏ పాల్ ఆరోపించారు. ప్రవీణ్ పగడాల మృతి అంశంపై కోర్టుకు వెళతానని ఆయన చెబుతుండగా ప్రవీణ్ భౌతికకాయం వద్ద ఉన్న క్రైస్తవ ప్రముఖులు పాల్ ప్రసంగాన్ని అడ్డుకున్నారు. ప్రవీణ్ పగడాల మృతికి కారకులను తక్షణమే అరెస్ట్ చేయాలని, మత విద్వేషాలను రెచ్చగొడుతున్న యూట్యూబ్ చానళ్లను కట్టడి చేయాలని క్రైస్తవ ధర్మప్రచార పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షుడు జెరూసలెం మత్తయ్య ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలను కోరారు.

# కొత్తపేట నూతన ఉప సర్పంచ్ గా ఎన్నికైన విళ్ల మారుతీని అభినందించిన ఎమ్మెల్యే సత్యానందరావు

తొలి అడుగు దినపత్రిక, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, మార్చి 27 : రావులపాలెం కొత్తపేట గ్రామ పంచాయితీ ఉప సర్పంచ్ గా నూతనంగా ఎన్నికైన విళ్ల మారుతీ ప్రసాద్ ను స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అభినందించారు.పాలక మండలి సభ్యులంతా కలిసికట్టుగా పని చేసి ప్రజల సమస్యలను పరిష్కరించాలన్నారు.అభివృద్ధి కూడా గ్రామంలో పూర్తి స్థాయిలో జరిగేలా కృషి చేయాలని ఎమ్మెల్యే సత్యానందరావు సూచించారు.ఈ కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీనివాస్, బూసి జయలక్ష్మి భాస్కరరావు, బండారు బుల్లితాత,మిదే ఆదినారాయణ,ధరణాల రామకృష్ణ, బీర ఇస్సాక్, వాసంశెట్టి సత్యనారాయణ, పంచాయతీ పాలకవర్గం, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# జగన్మోహన్ రెడ్డితోనే మాదిగలు..


- వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతోనే మా మాదిగలు..!
- మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ
- మాదిగ విభాగం నాయకులు.
- మాదిగ సామాజిక వర్గం నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ కమిటీ క్రియాశీలక బాధ్యతలు అప్పగించిన మాజీ సీఎం
- వైయస్ జగన్మోహన్ రెడ్డి.



తొలి అడుగు దినపత్రిక, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, మార్చి 27 : ఆలమూరు మండలం, పెనికేరు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీఎం ఇటీవల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున క్రమశిక్షణ కమిటీని నియమించడం జరిగింది. ఈ కమిటీలో ఆంధ్రప్రదేశ్ మాజీ హోమ్ మినిస్టర్ తానేటి వనితను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాజీ లీడ్ క్యాప్ చైర్మన్ కాకమాను రాజశేఖర్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రచార విభాగ కమిటీ కు అధ్యక్షులుగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇటీవల ప్రకటించింది. తమ సామాజిక వర్గానికి మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇంతటి అరుదైన గౌరవం ఇవ్వడం మాదిగలగా మేము ఎంతో గర్వపడుతున్నామని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాదిగ విభాగం నాయకులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు చెందిన పిప్పర సంపత్, కొడమంచిలి హరీష్ , తాతపూడి, రాజేష్ శర్మ, పలువురు మాదిగ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ మంత్రి తానేటి వనిత,కు మాజీ లీడ్ క్యాప్ చైర్మన్ కాకమాను రాజశేఖర్ కు శుభాకాంక్షలు తెలియజేస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి మాదిగ సామాజిక వర్గం నుంచి ప్రత్యేకమైన అభినందనలు తెలియజేశారు.

# నియోజకవర్గ అభివృద్ధికి శాసనసభలో గళం విప్పిన ఎమ్మెల్యే పాయం

- పినపాక నియోజకవర్గం సమస్యలపై శాసనసభలో చర్చ:
నిధుల మంజూరుకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు విజ్ఞప్తి



తొలిఅడుగు, మణుగూరు, మార్చి 27 : పినపాక నియోజకవర్గంలో సాగునీటి ప్రాధాన్యతను గుర్తిస్తూ, మణుగూరు, పినపాక మండలాల్లో సాగునీటి వనరులను అభివృద్ధి చేయాలని శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు శాసనసభలో ప్రశ్నను లేవనెత్తారు. పక్కనే గోదావరి ప్రవహిస్తున్నప్పటికీ, పినపాక, మణుగూరు మండలాల్లో సాగునీటి లభ్యత తక్కువగా ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రత్యేకంగా, బయ్యారం, చింతలబయ్యారం, భూపతిరావుపేట, అన్నారం గ్రామాల్లో ఎత్తిపోతల పథకాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, పెదవాగు, ఐలాపురం, పొట్లపల్లి గ్రామాల్లోనూ పథకాలు చేపట్టాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

**కరకగూడెం, అల్లపల్లి, గుండాల సమస్యలు**

కరకగూడెం మండలంలో పుల్లతోగు, పడిగాపురం, రేగళ్ల గ్రామాల్లో ఎత్తిపోతల పథకాలు అవసరమని పేర్కొన్నారు. అల్లపల్లి, గుండాల మండలాల్లో వర్షాధార సాగుకే రైతులు ఆధారపడుతున్న కారణంగా అక్కడ సాగునీటి వనరులు 70% వరకు తక్కువగా ఉన్నాయని వివరించారు. కిన్నెరసాని, జల్లేరు, మల్లన్న, 7 మెలకల వాగులపై ఎత్తిపోతల పథకాలు అవసరమని స్పష్టం చేశారు.

**వరద ముంపు నివారణకు చర్యలు**

గత ఆగస్టులో మణుగూరు మండలంలో కురిసిన భారీ వర్షాల వల్ల 2000 కుటుంబాలు వరద ముంపునకు గురయ్యాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కట్టువాగు, మోట్ల వాగు, కోడిపుంజుల వాగుల్లో శిల్టు నిండిపోయి వరద ముంపుకు కారణమవుతున్నాయని, శిల్టును తొలగించి రీటైనింగ్ వాల్ నిర్మించేందుకు నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ అంశాలపై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకొని, పినపాక నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సభలో విజ్ఞప్తి చేశారు.

# ప్రత్యామ్నాయం లేకుండా మూసివేసిన వంతెన



తొలి అడుగు దినపత్రిక : కపిలేశ్వరపురం, మార్చి 27 : డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండల కేంద్రం కపిలేశ్వరపురం లో పెద వంతెన గ్రామ పంచాయతీ మూసివేయడం పట్ల పలు విమర్శలకు దారితీసింది . వంతెనకు అటువైపున యానం, జొన్నాడ రోడ్డు ప్రధాన రహదారి కాగా ఇటువైపు మండపేట, గంగవరం మరియు అంగర పరిసర గ్రామాలను కలుపుకుంటూ నిత్యం అనేక వాహనాలు కపిలేశ్వరపురం పెద వంతెన నుండి రాకపోకలు సాగిస్తున్నాయి. ఇదిలా ఉంటే గత నెలలో వంతెన బీటలు వారిందని గ్రామ పంచాయతీ వారు ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. అయితే వంతెన మీద రాకపోకలు ఆపివేయడంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. తాము ఇసుక మరియు బిల్డింగ్ కన్స్ట్రక్షన్ కు సంబంధించి ఏవైనా మెటీరియల్ తెచ్చుకుందామనుకున్నా, జొన్నాడ పైబడి రావాల్సి వస్తుందని , వాహన యజమానులు కిరాయి మూడింతలు చెప్తున్నారని ,చుట్టుపక్కల గ్రామ ప్రజలు వాపోతున్నారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి వాహన రాకపోకలు పై స్పందించాలని కోరుకుంటున్నారు.

# మండల అభివృద్ధి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే సత్యానందరావు

%తొలి అడుగు దినపత్రిక, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ మార్చి 27 : గ్రామాల అభివృద్ధికి పూర్తి స్థాయిలో కృషి చేయాలనే లక్ష్యంతో పని చేస్తున్న కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు గురువారం వాడపాలెం కార్యాలయం వద్ద మండల అభివృద్ధి అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.కొత్తపేట,రావులపాలెం,ఆత్రేయపురం,ఆలమూరు మండలాల అభివృద్ధి అధికారులు పాల్గొన్న ఈ సమావేశంలో గ్రామాలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.వేసవి కాలంలో తాగునీటి సమస్య లేకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు.గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరిగతిన పూర్తి చేయాలని అలాగే గ్రామాల్లో అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలను గుర్తించి వాటిని అమలుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సత్యానందరావు అధికారులను ఆదేశించారు.

# పాస్టర్ మృతి పట్ల నివాళులు



తొలిఅడుగు, జనగామ, మార్చి 27 : పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి పట్ల నివాళులర్పించి వారిపై జరిగిన హత్యకు క్రైస్తవులపై జరుగుతున్న దాడిని ఖండిస్తూ నేడు జనగామ జిల్లా కేంద్రంలో క్రైస్తవ సంఘాల సమక్షంలో శాంతియుత ర్యాలీ నిర్వహించడం జరిగిందిలి. మన భారతదేశం ఒక సెక్యులర్ దేశం ప్రతి ఒక్కరం కూడా సమానత్వం పాటిస్తూ ఎవరి మతాన్ని కించపరచకుండా ప్రతి ఒక మతాన్ని గౌరవించుకుంటూ జీవించాలని ఎవరి పైన కూడా వ్యక్తిగత కక్షలతో మరి ఇంత దారుణమైన పరిస్థితికి మానవుల వైన మనం దిగజారకూడదని పాస్టర్ ప్రవీణ్ పగడాల గారి అనుమానాస్పద మృతి ఒకవేళ అది గనుక హత్య అని తేలితే మాత్రం సహించబోమని జనగాం లోని క్రైస్తవ సమాజం పిలుపునివ్వడం జరిగింది దానికి కారకులైన ప్రతి ఒక్కరినీ శిక్షించాలని చట్టం ఎవరికి చుట్టం కాదనిపిలుపునివ్వడం జరిగింది.

# ధాన్యం కొనుగోళ్లు పకడ్బందీగా నిర్వహించాలి:జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

తొలిఅడుగు, మణుగూరు, మార్చి 27 : యాసంగి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఐ డి ఓ సి లోని సమావేశ మందిరంలో జిల్లా పౌరసరఫరాల సంస్థ, శాఖ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జ్లు, వ్యవసాయ, సహకార, డీఆర్‌డీఏ, తూనికలు కొలతలు, రవాణా, మార్కెటింగ్ శాఖ అధికారులు, రైస్ మిల్లర్లతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 1,84,502 మెట్రిక్ టన్నుల కాగా అందులో సన్నరకం 99,729 మెట్రిక్ టన్నులు మరియు దొడ్డు రకం దాన్యం వస్తుందనే అంచనాతో 144 దాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. అవసరాన్ని బట్టి అదనపు దాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతన్న పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పనకు ఏ, బి గ్రేడ్ రకాలుగా విభజించి మద్దుతు ధర ప్రకటించినట్లు చెప్పారు. ఏ గ్రేడ్ ధాన్యం 2320, బి గ్రేడ్ రకం 2300 రూపాయలుగా మద్దుతు ధర నిర్ణయించినట్లు చెప్పారు. ఈ సంవత్సరం ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్నందున ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ,హమాలీలు వడ దెబ్బకు గురి కాకుండా టెంట్లు, షెడ్ నెట్‌లు, చలువ పందిళ్లు ఏర్పాటు చేసి నీడ ఉండేవిధంగా చూసుకోవాలన్నారు. తాగునీరు, ఓఆర్‌ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రద్దీ నియంత్రణకు వ్యవసాయ అధికారులు క్రాప్ బుకింగ్ చేసిన ప్రకారం రైతులకు టోకెన్లు జారీ చేయాలని చెప్పారు. కొనుగోలు కేంద్రాల్లో చేయాల్సిన ఏర్పాటుపై చెక్ లిస్టు జారీ చేస్తామని, ఆ ప్రకారం ఏర్పాట్లు చేసి ధృవీకరణ నివేదికలు అందచేయాలని చెప్పారు. మన జిల్లాకు సమీప రాష్ట్రాల నుండి దాన్యం వచ్చే అవకాశం ఉన్నందున నియంత్రణకు సరిహద్దులో 8 చెక్ పోస్టులను ద్వారా పటిష్ట నిఘా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రైతులు పండించిన ప్రతి దాన్యం గింజను కొనుగోలు చేయాలని చెప్పారు. కొనుగోలు చేసిన దాన్యాన్ని ఏ రోజు కారోజు ఆన్లైన్ చేసి రైస్ మిల్లులకు తరలించాలని దిగుమతిలో జాప్యం జరుగకుండా రైస్ మిల్లర్లు తగు చర్యలు తీసుకోవాలని చెప్పారు. కొనుగోలు ప్రక్రియపై ఆయా శాఖల అధికారులు, సిబ్బంది పూర్తిస్థాయిలో సన్నద్ధంగా ఉండాలని చెప్పారు. దాన్యం విక్రయాలు నిర్వహణపై రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. వ్యవసాయ అధికారులు, కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలు పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. నాణ్యతా ప్రమాణాలు పాటించడం వల్ల రైతులకు మంచి ధర లభిస్తుందని, వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు పాటించు విధంగా రైతులను సన్నద్ధం చేయాలని చెప్పారు. తరుగు పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేస్తే సెంటర్ ఇన్చార్జిపైనా, మిల్లర్లుపైనా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి రైతు విక్రయాలు నిర్వహణకు వచ్చునపుడు ఆధార్, బ్యాంకు, పట్టాదారు పాసుపుస్తకం జిరాక్సు వెంట తెచ్చుకోవాలని చెప్పారు.రైతు యొక్క ఆధార్ కార్డుకు లింక్ అయిన మొబైల్ నెంబర్ కు వచ్చే ఓటీపీ ఆధారంగా రైతు యొక్క రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని,గన్నీ సంచులు కూడా సిద్ధంగా ఉంచాలని, ఆన్లైన్ చేసిన రైతులకు మాత్రమే గన్ని సంచులు ఇవ్వాలని చెప్పారు. గన్నీ సంచులు తీసుకున్న రైతుల వివరాలను రిజిష్టరులో నమోదులు చేయాలని చెప్పారు. కొనుగోలు కేంద్రాల్లో టార్పాలియన్లు, మాయిశ్చర్స్ సిద్ధంగా ఉంచాలని చెప్పారు. కొనుగోలు కేంద్రాల వద్ద బ్యానర్లలో రైతులకు తెలియజేసే విధంగా ఎం ఎస్ పి వివరాలు, నాణ్యత ప్రమాణాలు అధికారులను సంప్రదించవలసిన వివరాలు తెలియపరచాలి. సన్న వడ్ల కౌంటర్, దొడ్డు వడ్ల కౌంటర్ బ్యానర్లను ప్రదర్శించాలి. ధాన్యం విక్రయించే సమయంలో రైతులు మంత్ర ఐరిస్ స్కానర్ ద్వారా మాత్రమే కొనుగోలు పూర్తి అవుతుందని, డేటా ఎంట్రీ పూర్తి చేసేటప్పుడు రైతు కచ్చితంగా అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. తూకపు బాట్లు తనిఖీ చేసి సీల్స్ వేయాలని చెప్పారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియను విజయవంతం చేయాలనిఅధికారులకు సూచించారు. సీఎంఆర్ (2024-25 )ఖరీఫ్ సంబంధించి డెలివరీలను సకాలంలో చేయు విధంగా రైస్ మిల్స్ ను తనిఖీ చేసి నివేదికలు అందించవలసిందిగా పౌరసరఫరాల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన ధాన్యం మద్దతు ధర, నాణ్యతా ప్రమాణాలకు సంబంధించిన గోడ పత్రికను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యచందన, డిఆర్డిఓ విద్యచందన, పౌర సరఫరాల సంస్థ మేనేజర్ త్రినాధ్, పౌర సరఫరాల అధికారి రుక్మిణి, డిసిఓ కుర్షిథ్, వ్యవసాయ అధికారి బాబురావు, జిసిసి మేనేజర్ విజయకుమార్, తూనికలు కొలతల అధికారి మనోహర్, మార్కెటింగ్ అధికారి నరేందర్, రెస్ మిలర్ అసోసియేషన్ నుండి ఆనందరావు, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నాడు






# ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలి

- సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా
- సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి




తొలిఅడుగు, జనగామ, మార్చి 27 : జనగామ : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని ఆరు గ్యారెంటీలను పూర్తిగా అమలు చేయాలని సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనుక రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

గురువారం జనగామ పట్టణంలోని ఆర్డిఓ కార్యాలయం ముందు సిపిఎం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు జనగామ పట్టణంలో పేరుకుపోయిన సమస్యలు పరిష్కరించాలని స్థానిక ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా చేసి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం స్థానిక జనగామ ఆర్డీవో గోపి కృష్ణ కి అందజేయడం జరిగింది

అనంతరం జరిగిన కార్యక్రమానికి సిపిఎం జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారుగా 16 నెలలు గడిచినప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం లేదని. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వకపోవడం. కొత్త పెన్షన్లు. ఇండ్లు ఇంటి స్థలాలు ఇవ్వకపోవడం వల్ల ఒకే కుటుంబంలో ముగ్గురు కాపురాలు చేసే పరిస్థితి ఏర్పడిందని వారన్నారు. ఎవరైనా చనిపోతే ఆ ఇండ్లలో వేయకుండా డైరెక్ట్ గా స్మశానానికి తీసుకెళ్లి దాన సంస్కారాలు చేసుకుంటున్నారు అని అన్నారు రేషన్ షాప్ ద్వారా 16 రకాల వస్తువులు ఇవ్వాలి రైతులకు ఎకరానికి పంట ఎండిపోయిన పంటకు ఎకరానికి 50,000 ఇవ్వాలి దేవాదుల కాలువ ద్వారా చెరువులు కుంటలు నింపాలి అని అన్నారు. స్థానిక సమస్యలైనటువంటి డ్రైనేజీ వ్యవస్థ. దోమలు కుక్కలు కోతులు వీటిని నివారించాలని అన్నారు లేనియెడల సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రి హోలియా జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి ఎండి అజారుద్దీన్ పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం బాల్న వెంకట మల్లయ్య బొట్ల శ్రావణ్ మంగ వీరయ్య బూడిది ప్రశాంత్ పాము పాము కుంట్ల చందు పాము శ్రీకాంత్ నాయకులు సుమ సౌందర్య ధరావత్ మహేందర్ మున్సిపట్ల జయ మల్లేష్ రాజ్ సుధాకర్ ఉపేందర్ ఎర్ర అనిత కమల ఆనంద్ కౌ సంపత్ హరీష్ వసంత అనిత పద్మ కుమారి తదితరులు పాల్గొన్నారు.

# 5 వ వార్డులో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

- మాజీ కౌన్సిలర్ గోరటి జ్యోతి -నర్సింహా



తొలిఅడుగు, కల్వకుర్తి మార్చి 27: అమనగల్ మున్సిపాలిటీ పరిధిలోని 05 వ వార్డులో గురువారం స్థానిక మాజీ కౌన్సిలర్ గోరటి జ్యోతి - నర్సింహా సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా గోరటి నర్సింహా మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణానికి 3 లక్షలు,నీటి పైప్ లైన్ కు 2 లక్షలు మొత్తం 5 లక్షలతో ఈ నిర్మాణ పనులను ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఐదవ వార్డ్ కౌన్సిలర్ గా గెలిచిన నాటి నుండి వార్డులో ప్రజల సౌకర్యం కోసం కాలనీలో డ్రైనేజీలు,సీసీ రోడ్డు నిర్మాణ పనులు,మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధే ధ్యేయంగా పార్టీలకు అతీతంగా గతంలోనూ,ఇప్పుడు కూడా పని చేస్తున్నాను అని అన్నారు.నవ చైతన్య కాలనీలో ఎన్నో ఏళ్ళుగా అసంపూర్తిగా ఉన్నటువంటి రోడ్లను సీసీ రోడ్డుగా వేయించానని,5వ వార్డు అభివృద్ధిలో ఎక్కడా రాజీ పడలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ శాంతమ్మ కాలనీ వాసులు,మహిళలు, పాల్గొన్నారు.

# సంపాదకీయం

ట్రంప్ గ్రీన్‌ల్యాండ్ ఆరాటం..

గ్రీన్‌ల్యాండ్‌ను అమెరికా స్వాధీనం చేసుకోవడం తథ్యం అంటూ ట్రంప్ పదే పదే ప్రకటిస్తున్నాడు. రెండోసారి అధికారం చేపట్టగానే ఉక్రెయిన్‌లో యుద్ధాన్ని ఆపాలని, గాజాను తాము స్వాధీనం చేసుకుంటామని, పనామా జలసంధి పైన ఆధిపత్యాన్ని తామే చేపడతామని ప్రకటించాడు. ఆ యా దేశాల, ప్రజల సార్వభౌమాధికారాన్ని బేఖాతరు చేస్తూ ఇలా ఒక దేశాధినేత ప్రకటించడం అన్ని అంతర్జాతీయ న్యాయ సూత్రాలకు విరుద్ధం. ప్రపంచ శాంతికి, సహజీవనానికి భంగకరం. ఐనప్పటికీ వాటిని పట్టించుకోకుండా ట్రంప్ వ్యవహరించడం వెనుక కారణం ఏమిటి? అమెరికా అన్న దేశం ఏర్పడిందే స్థానిక తెగలను నాశనం చేయడం, ఆక్రమించుకోవడం ద్వారా. బలవంతుడిదే రాజ్యం అన్న ఆటవిక న్యాయం అమలు చేయడం సామ్రాజ్యవాదుల స్వభావం. అయితే అమెరికా దానికొక ముసుగు తొడిగింది. దాని పేరే జాతీయ భద్రత. తాజాగా 2020లో జారీ చేసిన ఇంధన చట్టంలో దేశ భద్రతకు అవసరమైన కీలక ఖనిజాల జాబితాను ప్రకటించారు. అంటే ఆ కీలక ఖనిజాలు ఎక్కడున్నా, ఏ దేశంలో ఉన్నా వాటిని స్వాధీనం చేసుకోవడం అనేది జాతీయ భద్రత పేరుతో సమర్థించుకోడానికి అమెరికా తయారైంది. మనం మామూలుగానైతే మన దేశానికి వెలుపలి నుండి కాని, ఆంతరంగికంగా కాని ప్రమాదం ఎదురైనప్పుడు దానిని భద్రతా సమస్యగా పరిగణిస్తాం. కాని అమెరికా తీరే వేరు. భద్రతా అవసరాల పేరుతో అది ఎప్పుడైనా, ఏ దేశం మీదనైనా దాడి చేయవచ్చు, అక్కడ ఏ సంపదనైనా స్వాధీనం చేసుకోవచ్చు. బైటకు మాత్రం ప్రపంచంలోని ప్రజాస్వామ్యాన్నంతటినీ కాపాడే రక్షకుడిని తానే అన్నట్టు పోజు పెడుతుంది. ఆ పేరుతో కూడా కుట్రలు సాగిస్తుంది.

అమెరికన్ కార్పొరేట్ల పరిశ్రమల ఉత్పత్తులకు కావలసిన 50 రకాల ఖనిజాలను ఆ ఇంధన చట్టంలో పేర్కొన్నారు. వాటిలో కనీసం 12 ఖనిజాలు గ్రీన్‌ల్యాండ్‌లో లభిస్తాయి. రేర్ ఎర్త్స్‌గా పిలిచే ఖనిజాలు టైటానియం, లిథియం వంటివి ఆధునిక పరిశ్రమల్లో ముడి పదార్థాలుగా ఉన్నాయి. ఇవేవీ అమెరికాలో లభించవు. కాబట్టి అవి ఎక్కడ లభిస్తే ఆ దేశాలతో వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకుని వాటిని కొనుగోలు చేయాలి. కాని అమెరికా రూటే వేరు. ఆ దేశాలనే తన నియంత్రణలోకి తెచ్చుకోడానికి, కుదరకపోతే ఆక్రమించుకోడానికి పూనుకుంటుంది. ఇప్పుడు గ్రీన్‌ల్యాండ్, ఉక్రెయిన్‌ల మీద అమెరికా దృష్టి సారించింది ఇందుకే. గ్రీన్‌ల్యాండ్ భూభాగంలో 1.5 శాతం, అంటే 35,000 చదరపు కి.మీ ప్రాంతంలో ఖనిజాల తవ్వకం, అన్వేషణ సాగుతోంది. ఆర్కిటిక్ ధృవ ప్రాంతానికి అతి దగ్గర్లో ఉంది గనుక ఎక్కువ భాగం మంచుతో కప్పబడి వుంటుంది. ధృవ ప్రాంతపు మంచు కరిగిపోవడం అంటే అది పలు ప్రకృతి వైపరీత్యాలకు దారి తీస్తుంది. అందుకే చాలా పరిమితంగానే అక్కడ ఖనిజాల వెలికితీతకు అనుమతులు ఇస్తున్నారు. గతంలో చమురు, సహజవాయువు నిక్షేపాల అన్వేషణకు అనుమతిచ్చినా, 2021 నుండి అటువంటి అనుమతులను నిలుపుచేశారు. భూతల ఉష్ణోగ్రతలు పెరిగిపోయే ప్రమాదం ఉన్నందువల్ల ఆ విధంగా నిర్ణయించారు. ఇప్పటివరకూ చేసిన అన్వేషణలను బట్టి చూస్తే గ్రీన్‌ల్యాండ్‌లో 4.4 ట్రిలియన్ల డాలర్ల విలువైన కీలక ఖనిజాల నిక్షేపాలు ఉన్నట్టు అంచనా తేలింది. అందులో 1.76 ట్రిలియన్ల విలువైన చమురు, సహజవాయువు నిక్షేపాలు ఉన్నాయి. వాటిని వెలికి తీయకుండా నిలుపు చేశారు. గతంలో అమెరికన్ కంపెనీలైన బిపి. షెవ్రాన్, షెల్ తదితర సంస్థలకు ఖనిజాల అన్వేషణకు అనుమతులు ఇచ్చారు. కాని తర్వాత పర్యావరణ రక్షణ ప్రాధాన్యత రీత్యా వాటిని పునరుద్ధరించడం మానివేశారు. ఇప్పటికీ బ్రిటన్‌కు చెందిన నాలుగు కంపెనీల కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. వాటి కాల వ్యవధి 2027తో ముగుస్తుంది. తమ ఇంధన అవసరాలను సౌర విద్యుత్తుతో తీర్చుకోడానికి గ్రీన్‌ల్యాండ్ సిద్ధపడుతోంది. ఇదే ట్రంప్ కంటగింపుకు కారణం అయింది. స్వయంగా గుత్త చమురు సంస్థల యజమాని అయిన ట్రంప్ పర్యావరణ లక్ష్యాలను పూర్తిగా వ్యతిరేకిస్తున్నాడు. కాప్ శిఖరాగ్ర సమావేశాన్ని అమెరికా పట్టించుకోలేదు. ప్రపంచంలో ఉన్న సమస్త చమురు నిల్వలనూ తన ఆధీనంలోకి తెచ్చుకోవాలని ఆరాటపడుతున్నాడు. వాస్తవానికి 1955లో అమెరికా గ్రీన్‌ల్యాండ్‌ను 100 మిలియన్ డాలర్లకు కొనేయడానికి బేరం పెట్టింది. ప్రస్తుత విలువ ప్రకారం అది 1.3 బిలియన్ డాలర్లు. అంటే గ్రీన్‌ల్యాండ్ మీద అమెరికన్ గుత్తాధిపతుల కన్ను అప్పటి నుంచీ పడిందన్నమాట. ఇక ఉక్రెయిన్ మీద అమెరికా ప్రేమకు కారణం అక్కడ అమెరికాకు కావలసిన 'కీలక ఖనిజాలు' చాలా పుష్కలంగా ఉండడమే. టైటానియం, యురేనియం, ఇల్మెనైట్ వంటి విలువైన, అరుదైన ఖనిజాల నిల్వలు ఉక్రెయిన్ భూభాగంలో ఉన్నాయి. వీటి విలువ 14.8 ట్రిలియన్ల డాలర్లు ఉంటుందని అంచనా. ఎలక్ట్రిక్ కార్ల బ్యాటరీల తయారీకి ఉపయోగించే గ్రాఫైట్ నిల్వలు అక్కడ 19 మిలియన్ టన్నులు ఉన్నాయి. 1990 వరకూ ఉక్రెయిన్ రష్యాలో అంతర్భాగంగా ఉండేది కనుక ఆ నిక్షేపాల జోలికి పోవడం సాధ్యం కాలేదు. ఆ తర్వాత రష్యాతో సన్నిహిత సంబంధాలు నెలకొల్పుకోడానికి పూనుకున్న ప్రభుత్వాన్ని కూలదోసి జెలెన్‌స్కీని అమెరికా, బ్రిటన్ ముందుకు తెచ్చి నిలబెట్టాయి. సామ్రాజ్యవాద దేశాలకు ఉక్రెయిన్‌లో ఉన్న కీలక ఖనిజసంపద తమను దాటి బైటకు పోనివ్వరాదన్న దుగ్ధ ఉంది. అందుకే రష్యాతో ఘర్షణను ఎగదోశాయి. వీళ్ళు ఈ తగువుల్ని రేగ్గొట్టుతూ వుంటే ఇంకోపక్క చైనా చల్లగా ప్రపంచంలోని రేర్ ఎర్త్స్ ఖనిజాల నిల్వలలో 75 శాతంపై తన పట్టు సంపాదించింది. అమెరికా ఆక్రోశం పెరిగిపోడానికి ఇది మరో కారణం. ఉక్రెయిన్-రష్యా యుద్ధం మరికొంత కాలం కొనసాగితే తాము చైనా కన్నా మరింత వెనుకబడి పోతామన్న భయం పట్టుకుంది. అందుకే యుద్ధాన్ని వెంటనే ఆపుచేయాలని జెలెన్‌స్కీని ట్రంప్ ఆదేశించాడు. యుద్ధాన్ని రెచ్చగొట్టడమైతే చేయగలిగారు కాని విరమింపజేయాలంటే అదంత తేలికైన వ్యవహారం కాదు కదా. ఎలాగో ఒకలా ఈ యుద్ధాన్ని త్వరగా ముగించి, ఆ తర్వాత ఉక్రెయిన్‌లోని ఖనిజ సంపదను చేజిక్కించుకోవాలని అమెరికా తొందరపడుతోంది. మరోపక్క బ్రిటన్, జర్మనీ తదితర దేశాలు తమ పొరుగునే ఉన్న ఉక్రెయిన్ నుండి ప్రయోజనాలు వస్తే గిస్తే తమకే ముందు దక్కాలన్న తాపత్రయంలో ఉన్నాయి. ఇంకో పక్క గ్రీన్ ల్యాండ్ జోలికి అమెరికా గనుక వస్తే "అది నాటో కూటమిలో సభ్యులైన దేశాల నడుమ యుద్ధానికి దారి తీస్తుంది" అంటూ డెన్మార్క్ పార్లమెంటు ప్రతినిధి ప్రకటించారు. అంటే యూరోపియన్ సామ్రాజ్యవాద, సంపన్న దేశాలు అమెరికా ఏకపక్ష వైఖరికి తలొగ్గడానికి సిద్ధంగా లేవని కనపడుతోంది. ఈ మొత్తం వ్యవహారంలో అమెరికా గనుక పైచేయి సాధిస్తే అది మొత్తం మానవాళి మనుగడనే ప్రమాదంలో పడవేస్తుంది. పర్యావరణానికి దిద్దుకోలేనంత హాని జరుగుతుంది. ఒకవేళ యూరప్ లోని అమెరికా మిత్రులు అమెరికా యత్నాలను అడ్డుకుంటే అది సామ్రాజ్యవాద దేశాల నడుమ ఘర్షణలను తీవ్రతరం చేస్తుంది. మొత్తం మీద ఈ వ్యవహారాన్ని ప్రపంచం యావత్తూ శ్రద్ధగా పరిశీలిస్తోంది.

# మోర్ సూపర్ మార్కెట్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ అదనపు కలెక్టర్ కి వినతి పత్రం .

**- సిపిఎం జనగామ పట్టణ కమిటీ డిమాండ్**




తొలిఅడుగు, జనగామ, మార్చి 27 : జనగామ పట్టణ కేంద్రంలోని నెహ్రూ పార్క్ రోడ్డుకు గల మోర్ సూపర్ మార్కెట్ పై చర్యలు తీసుకొని నాణ్యమైన మేలిమైనా తిను బండారాలు ఆహార పదార్థాలు వినియోగదారులకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని సిపిఎం జనగామ పట్టణ కమిటీ ప్రతినిధి బృందం సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ పట్టణ కమిటీ సభ్యులు బొట్ల శ్రావణ్ పాము శ్రీకాంత్ లు జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

ఈసందర్భంగా వారి దృష్టికి మొన్న 25వ తేదీన జనగామ మండలం చీటకోడూరు గ్రామానికి చెందిన బండారు లక్ష్మణ్ అనే రైతు వారి పిల్లలకు పోషక పదార్థాలు బలమైన ఆహార పదార్థాలు ఉండే డ్రై ఫ్రూట్స్ నట్స్ తో తయారైన యోగా బార్ అనే ప్యాకింగ్ ఫుడ్ ను తీసుకుపోయి వారి పిల్లలకు తినిపించగా వారు అస్వస్థతకు గురి అయ్యారని నిన్న వచ్చి సూపర్ మార్కెట్ సిబ్బందిని నిలదీయడం జరిగింది. వారు పొంతనలేని సమాధానాలు చెబుతూ దాటవేసే ప్రయత్నం చేశారు సూపర్ మార్కెట్లో విక్రయించిన పిల్లలు తినే ఆహార పదార్థానికి మార్చి 19 వరకే ఎక్స్పైరీ డేట్ అయిపోయిందని అయినా వినియోగదారులకు అమ్మడం వల్ల అవి వినియోగించి వాడుకున్న ప్రజలు పిల్లలు ఆరోగ్యాలు దెబ్బ తినే ప్రమాదాలు ఉన్నాయని తెలిపారు. అలాగే గతంలో 25 రోజుల క్రితం జనగామ పట్టణంలోని బీరప్పగడ్డకు చెందిన ఉపేందర్ అనే వినియోగదారుడు వారి పిల్లల కోసం తీసుకుపోయిన ప్యాకింగ్ ఫుడ్ లో ఫంగస్ వచ్చి కూల్లిపోయి ఉన్నదని మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేస్తే మోర్ సూపర్ మార్కెట్ వారిని మందలించి అపరాధ రుసుము కూడా వేశారని వేశారని తెలిపారు. అయినా వారి తీరు మార్చుకోక లాభావేక్షతో కాలం చెల్లిన వస్తువులను తినుబండాలను అమ్మి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారని అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకుపోవడం జరిగింది. పట్టణంలోని అన్ని సూపర్ మార్కెట్లను హెూటళ్లను బిర్యాని సెంటర్లను తనిఖీలు నిర్వహించాలని కోరారు.

ఈవిషయమై వారు స్పందించి ఫుడ్ ఇన్స్పెక్టర్ మున్సిపాలిటీ అధికారులతో సంయుక్తంగా సూపర్ మార్కులేట్లోని అన్ని రకాల వస్తువులను తనిఖీ నిర్వహించి కాలపరిమితి ఉన్నవాటిని మాత్రమే అనుమతించి కాల పరిమితి చెల్లిని వాటిని తొలగిస్తామని తనిఖీ పూర్తి అయిపోయిన తర్వాత తదుపరి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్ ఆర్ ఎస్ తో జేబులకు చిల్లు.



తొలిఅడుగు, గజ్వేల్, మార్చి 27 : సొంతఇంటి కళ నెరవేర్చుకొనేందుకు అష్టకష్టాలు పడుతూ ప్లాట్ కొనుగోలు చేసుకొన్న పేద మధ్యతరగతి కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్ ఆర్ ఎస్ తో జేబులకు చిల్లు పడుతుందన్నారు. నాడు బీఆర్ఎస్ ప్రభుత్వం ఎల్ ఆర్ ఎస్ ప్రవేశ పెడితే గగ్గోలు పెట్టిన నాటి పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి నేడు అదే పాలసీని సీఎం గా అమలు చేస్తూ ప్రజలను దోచుకోవడం ఏమిటని

గజ్వేల్ - ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు

దేవులపల్లి మనోహర్ యాదవ్ ప్రశ్నించారు.. ఈ సందర్భంగా గజ్వేల్ - ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎల్ ఆర్ ఎస్ పేరుమీద 1000/-రూ"లు చెల్లించిన వారి ప్లాట్ల వద్దకు ఆరు నెలల నుండి రెవెన్యూ, పంచాయతీ రాజ్, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారు ఫొటో తీసి రిపోర్ట్ తయారు చేసి నేడు పంచాయతీ కార్యదర్శులతో ఒక్కో వ్యక్తీ నుండి ఎల్ ఆర్ ఎస్ పేరుమీద పిజు గుంటకు 10.వేల నుండి 20.వేల వరకు దండుకొంటున్నారు మరో విచిత్రమేమిటంటే గజ్వేల్ లో ఇంటి పర్మిషన్ తీసుకొన్న సమయంలో ఎల్ ఆర్ ఎస్ రెగ్యులేషన్ పేరుమీద లక్షల రూపాయలను ప్రభుత్వం దోచుకొన్న కుటుంబాలకు సైతం మళ్ళీ ఎల్ ఆర్ ఎస్ ఫీజు చెల్లించాలని వేధించడం ఇదేనా ప్రజా ప్రభుత్వం అని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం సామాన్య మధ్యతరగతి కుటుంబాలను పీడించి తీసుకొన్న డబ్బులను దోచుకోవడానికి ప్రజలు మీకు అధికారం కట్టబెట్టారా? లేక ప్రజలను ఉద్ధరించడానికి అధికారం ఇచ్చారా? గుర్తుపెట్టుకొని ప్రజల బాగుకోసం ఎల్ ఆర్ ఎస్ పేరుమీద దోచుకోవడం ఆపాలని ప్రభుత్వాన్ని కోరారు లేనిపక్షంలో పెద్దఎత్తున బిజెపి నేతృత్వంలో ఉద్యమాలకు స్వీకారం చుట్టవలసి వస్తుందని అన్నారు ఎల్ ఆర్ ఎస్ పేరుమీద డబ్బులు చెల్లించాలని ఒత్తిడి చేయడం ఆపాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు కుడిక్యాల రాములు, బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు చెప్పాల వెంకట్ రెడ్డి, గజ్వేల్ పట్టణ బిజెపి సీనియర్ నాయకులు మాడ్గురి నరసింహా ముదిరాజ్, నాయిని సందీప్ కుమార్, మైస విజయ్, సంఘం కరుణాకర్, సంగేపు అనిల్, విజయ్ బాబు, నవీన్, రాజేష్, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

# పీఎం శ్రీ స్కూల్ అర్హత కోసం విజిట్ చేసిన మెమో

తొలిడుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మార్చి 27 : వైరా నియోజకవర్గం జూలూరుపాడు మండల విద్యాశాఖ అధికారి జుమ్కిలాల్ ఆధ్వర్యంలో జూలూరుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్కూలును పీఎంశ్రీ లో భాగంగా విజిట్ చేయడం జరిగింది. పీఎం శ్రీ స్కూల్ కి అర్హత పొందడానికి అవసరమైన వసతులు ఉన్నవా లేవా అని పరిశీలించి అవసరమైన సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తప్పెట లక్ష్మీ నరసయ్య, సీనియర్ ఉపాధ్యాయులు రామిశెట్టి శ్రీనివాసరావు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, కాంప్లెక్స్ సిఆర్పి పద్మ, మిడ్ డే మీల్ వర్కర్లు పాల్గొన్నారు.



## ప్రతి రోజూ పాలు తాగుతున్నారా..?



తొలిఅడుగు, ఆరోగ్యం : పాలు అనేవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే పోషకాహారంలో ఒకటి. వీటిలో కాల్షియం అధికంగా ఉండటంతో ఎముకలకు బలాన్ని అందిస్తాయి. పిల్లల ఎదుగుదలలోనూ పాలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. అయితే ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారం కొన్ని ఆహారాలను పాలు తాగిన వెంటనే తీసుకోవడం వల్ల జీర్ణ సమస్యలు, ఇతర ఆరోగ్య సమస్యలు ఏర్పడే అవకాశం ఉంది. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం. నిమ్మ, నారింజ, ద్రాక్ష, అనాస వంటి పండ్లలో విటమిన్ %జ% అధికంగా ఉంటుంది. ఇవి ఆమ్లతత్వం కలిగి ఉండటంతో పాలు తాగిన వెంటనే ఈ పండ్లు తింటే జీర్ణక్రియ దెబ్బతింటుంది. పాలలోని ప్రోటీన్లు కరిగిపోవడంతో పొట్టలో అసిడిటీ పెరిగి గ్యాస్, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు తలెత్తుతాయి. అందువల్ల పాలు తాగే ముందు లేదా తాగిన తర్వాత కొంత సమయం గడిపి మాత్రమే ఆమ్లతత్వం గల ఆహారాలను తీసుకోవడం మంచిది. చిప్స్, ఉప్పుతో కలిపిన గింజలు, ప్రాసెస్డ్ ఫుడ్స్ వంటి ఉప్పు అధికంగా కలిగిన ఆహార పదార్థాలను తిన్న వెంటనే పాలు తాగడం ఆరోగ్యానికి హానికరం. ఉప్పు అధికంగా ఉన్న ఆహారం శరీరంలోని సోడియం స్థాయిని పెంచుతుంది. వెంటనే పాలు తాగితే సోడియం సమతుల్యత దెబ్బతిని రక్తపోటు ఉన్నవారికి మరింత ప్రమాదం కలుగుతుంది. ఒక అధ్యయనంలో అధిక ఉప్పు తీసుకున్న తర్వాత పాలు తాగితే జీర్ణక్రియ మందగిస్తుందని గుర్తించారు. మాంసం, చేపలు, ఆకుకూరలు వంటి ఐరన్ అధికంగా ఉన్న ఆహార పదార్థాలను తిన్న వెంటనే పాలు తాగితే శరీరం ఐరన్‌ను సరిగ్గా గ్రహించలేకపోతుంది. పాలలోని కాల్షియం, ఐరన్‌ను అడ్డుకోవడంతో రక్తహీనత సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంది. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు, పిల్లలు, అనేమియా ఉన్నవారు ఈ విషయంలో మరింత జాగ్రత్త వహించాలి. కాఫీ లేదా టీ తాగిన వెంటనే పాలు తాగడం కూడా ఆరోగ్యానికి మంచిది కాదు. ఇందులో ఉండే కెఫీన్ పాలలోని పోషకాలను శరీరం గ్రహించకుండా అడ్డుకుంటుంది. దీంతో జీర్ణ సమస్యలు తలెత్తుతాయి. కాబట్టి కాఫీ లేదా టీ తాగిన వెంటనే పాలు తాగకూడదు. పాలను తాగే ముందు, తాగిన తర్వాత కనీసం 30-60 నిమిషాల గ్యాప్ ఇవ్వడం మంచిది. ముఖ్యంగా లాక్టోస్ ఇంటోలరెన్స్ ఉన్నవారు మరింత జాగ్రత్త వహించాలి. సరైన సమయంలో పాలను తీసుకుంటే మాత్రమే వాటి పోషకాలు పూర్తిగా శరీరానికి అందుతాయి. కాబట్టి పాలను ఆరోగ్యకరమైన మార్గంలో తీసుకోవడం మంచిది.

## కళ్ళ ఒత్తిడిని తగ్గించే మ్యాజిక్ ఫార్ములా..!



తొలిఅడుగు, ఆరోగ్యం : వివిధ దూరాల్లో ఉన్న వస్తువులపై దృష్టి పెట్టడం క్రమం తప్పకుండా కంటి వ్యాయామాలు చేయడం ద్వారా కంటి దృష్టి మెరుగవుతుంది. ఇలా క్రమం తప్పకుండా చేస్తే దృష్టి మరింత పదును పెరుగుతుంది. విటమిన్ ఎ అధికంగా ఉండే ఆహారం.. ముఖ్యంగా క్యారెట్లు, పాలకూర తినడం వల్ల కంటి ఆరోగ్యం మెరుగవుతుంది. ఈ ఆహారాలు కంటికి కావాల్సిన పోషకాలు అందించి దృష్టిని సహజంగా మెరుగుపరుస్తాయి. సన్ గ్లాసెస్ ధరించడం వల్ల %ఖఎ% కిరణాల ప్రభావం నుంచి కళ్లను కాపాడుకోవచ్చు. దీని ద్వారా ఎక్కువ సమయం బయట ఉన్నా కళ్లకు రక్షణ లభిస్తుంది. అలాగే దృష్టి సమస్యలను తగ్గించుకోవడానికి సహాయపడుతుంది. తరచుగా రెప్పలు కొట్టడం వల్ల కళ్లలో పొడిబారడం తగ్గుతుంది. అలాగే ఒత్తిడిని తగ్గించేందుకు ఇది సహాయపడుతుంది. కళ్లకు తగినంత తేమ అందేందుకు రెప్పలు కొట్టడం చాలా అవసరం. సమతుల్య ఆహారం, ఆరోగ్యకరమైన బరువు నిర్వహించడం వల్ల కంటి చూపుపై ప్రభావం చూపించే సమస్యలను నివారించవచ్చు. ఇది కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ముఖ్యమైనదిగా ఉంటుంది. ప్రతి 20 నిమిషాలకు స్క్రీన్‌ల నుండి విరామం తీసుకోవడం కంటి ఒత్తిడిని తగ్గిస్తుంది. డిజిటల్ కంటి ఒత్తిడిని తగ్గించడంలో ఈ విరామాలు చాలా అవసరం. ఇలా విరామాలు తీసుకోవడం వల్ల కంటి ఆరోగ్యం మెరుగవుతుంది. తగినంత విశ్రాంతి పొందడం ముఖ్యంగా బాగా నిద్రపోవడం కంటి ఆరోగ్యానికి ఎంతో ముఖ్యం. కళ్ళకు అవసరమైన విశ్రాంతి దొరికితే.. దృష్టి పదును పెరుగుతుంది. డిజిటల్ కంటి ఒత్తిడిని తగ్గించడంలో 20-20-20 నియమం చాలా ఉపయుక్తంగా ఉంటుంది. ప్రతి 20 నిమిషాలకు 20 సెకన్ల పాటు 20 అడుగుల దూరంలో ఉన్న వస్తువును చూడడం కంటికి ఉపశమనం కలిగిస్తుంది. క్రమమైన శారీరక శ్రమ రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. ఇది కంటి కణజాలాలకు అవసరమైన పోషకాలను అందించడానికి ఉపయోగపడుతుంది. దీంతో కంటి ఆరోగ్యం మెరుగవుతుంది.

## రోజూ ఒక అరటి పండు.. 30 రోజులు తింటే శరీరంలో ఏమవుతుందో తెలుసా..?



తొలిఅడుగు, ఆరోగ్యం : మన శరీరం ఆరోగ్యంగా ఉండాలంటే సమతుల్య ఆహారం అవసరం. ఈ ఆహారంలో అన్ని పోషకాలు సరైన నిష్పత్తిలో ఉండాలి. రోజూ అరటిపండును తింటే మనం ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను పొందుతాం. అరటిపండు పొటాషియం, విటమిన్ బి6, ఫైబర్ అధికంగా ఉండే పండు, ఇది మన సమతుల్య ఆహారంలో ముఖ్యమైన భాగంగా మారవచ్చు. ముఖ్యంగా మీరు ఒక నెలరోజుల పాటు రోజూ ఒక అరటిపండును తింటే ఎన్నో ఆశ్చర్యపోయే ప్రయోజనాలను చూస్తారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం పదండి. రోజూ అరటిపండు తినడం వల్ల మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. ఇది మన జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. గుండె ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తుంది. అరటిపండులో ఉండే పొటాషియం రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. దీనితో పాటు, అరటిపండు మెదడుకు కూడా మేలు చేస్తుంది. దీనిలో ఉండే యాంటీఆక్సిడెంట్లు శరీరాన్ని అనేక వ్యాధుల నుండి రక్షిస్తాయి. బరువు తగ్గాలనుకునే వారికి అరటి బెస్ట్ ఆప్షన్‌గా చెప్పొచ్చు. ఇందులోని ఫైబర్ త్వరగా కడుపు నిండిన భావన కలిగేలా చేస్తుంది. దీంతో బరువు తగ్గడానికి తోడ్పడుతుంది. అరటి పండులో పొటాషియం, మెగ్నీషియం పుష్కలంగా ఉంటుంది. ఇది ఎముకలకు బలాన్ని చేకూర్చుతుంది. కాల్షియం నష్టాన్ని తగ్గించి ఎములకను ఆరోగ్యాంగా ఉంచుతుంది. అరటి పండులో ఫైబర్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్ధకాన్ని తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. హైబీపీతో బాధపడేవారికి కూడా అరటి పండు ఎంతగానో ఉపయోగపడుతుంది. ఇందులోని పొటాషియం రక్తపోటును కంట్రోల్‌లో ఉంచడంలో సహాయపడుతుంది. మానసిక ఆరోగ్యానికి కూడా అరటి బాగా ఉపయోగపడుతుంది. ఇందులోని ట్రిప్టోఫాన్ అనే అమైనో ఆమ్లం సంతోషం కలిగించే హార్మోన్ సెరోటోనిన్ ఉత్పత్తిని పెంచుతుంది. ఇది ఒత్తిడిని దూరం చేస్తుంది. అరటి పండులో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచుతాయి.

# వేసవిలో చర్మ సమస్యలా.. ఉపశమనం కోసం నిమ్మరసం ట్రై చేయండి.. ఎలా యూజ్ చేయాలంటే..

తొలిఅడుగు, ఆరోగ్యం :వేసవి కాలం వచ్చేసింది. ఈ సీజన్‌లో నిమ్మకాయను ఎక్కువగా ఉపయోగిస్తారు. వేసవిలో నిమ్మ రసం తో చేసిన నీరు తాగడం వల్ల శరీరం హైడ్రేటెడ్‌గా ఉంటుంది. ఎలక్ట్రోలైట్‌లను తగ్గించదు. అయితే నిమ్మకాయను ఆహారంలోనే కాకుండా చర్మ సంరక్షణలో కూడా ఉపయోగిస్తారు. ఇందులో విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు, ఇతర పోషకాలు ఉంటాయి, ఇవి చర్మానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. నిమ్మకాయలో ఉండే యాంటీ బాక్టీరియల్ లక్షణాలు మొటిమలు, మచ్చలను నియంత్రించడంలో సహాయపడతాయి. ఇది చర్మానికి తాజాదనం, ఆర్ద్రీకరణను అందిస్తుంది, ముఖాన్ని మృదువుగా, ఆరోగ్యంగా చేస్తుంది. నిమ్మకాయను సరిగ్గా ఉపయోగించడం ద్వారా అనేక చర్మ సమస్యలను పరిష్కరించవచ్చు. చర్మ సమస్యలను నిమ్మకాయ ఎలా నయం చేస్తుందో..దీనిని ఎలా ఉపయోగించాలో తెలుసుకుందాం.

మచ్చలు,పిగ్మెంటేషన్: నిమ్మకాయలో లభించే విటమిన్ సి చర్మాన్ని కాంతివంతం చేస్తుంది. చర్మంపై పిగ్మెంటేషన్, మచ్చలు లేదా సన్ టానింగ్ సమస్యలు ఉంటే నిమ్మరసం వాటిపై పని చేస్తుంది. నిమ్మరసం తేలికపాటి బ్లీచింగ్ ఏజెంట్‌గా పనిచేస్తుంది.

మొటిమల నివారణ కోసం: నిమ్మకాయలో ఉండే యాంటీ బాక్టీరియల్ లక్షణాలు మొటిమలను, మచ్చలను నివారించడంలో సహాయపడతాయి. ఇవి చర్మాన్ని మలినాలు, అదనపు నూనెల నుంచి శుభ్రపరుస్తుంది, తద్వారా మొటిమల సమస్యను తగ్గిస్తుంది.

చర్మపు రంగును సమం చేస్తుంది: నిమ్మకాయ చర్మపు రంగును మెరుగుపరచడానికి కూడా పనిచేస్తుంది. దీన్ని ఉపయోగించడం ద్వారా గ్లోయింగ్ స్కిన్ పొందవచ్చు. నిమ్మకాయను క్రమం తప్పకుండా వాడటం వల్ల చర్మానికి తాజాదనం వస్తుంది.

చర్మాన్ని బిగుతుగా- యవ్వనంగా ఉంచుతుంది: నిమ్మకాయలో యాంటీ-ఆక్సిడెంట్లు ఉన్నాయి. ఇవి చర్మం వృద్ధాప్య చాయలను తగ్గిస్తాయి. అంతేకాదు చర్మాన్ని బిగుతుగా చేయడంలో సహాయపడతాయి. తద్వారా ముడతలు, ఫైన్ లైన్ల సమస్యను తగ్గిస్తుంది.





ఎలా ఉపయోగించాలంటే: నిమ్మరసాన్ని తీసి ఒక గిన్నెలోకి తీసుకోండి. దీనికి తేనె లేదా రోజ్ వాటర్ జోడించండి. ఈ మిశ్రమాన్ని చర్మానికి అప్లై చేయండి. ఇది చర్మానికి తేమను అందిస్తుంది. అయితే నిమ్మరసం ఒక్కటే నేరుగా చర్మంపై పూయకూడదని గుర్తుంచుకోండి.

చర్మం చాలా సున్నితంగా ఉంటే.. ముందుగా ప్యాచ్ టెస్ట్ చేసుకోండి. ఈ జాగ్రత్తలన్నిటిని తీసుకుంటూ చర్మ సంరక్షణ కోసం రోజూ ఉపయోగించే చిట్కాల్లో నిమ్మకాయను చేర్చుకోవడం ద్వారా అనేక చర్మ సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చు.

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక




## తెగ ట్రెండ్ అవుతున్న 'బొంబైకి రాను' సాంగ్..

తొలిఅడుగు, సినిమా ఈ మధ్య ఫోక్ సాంగ్స్‌కి మంచి ఆదరణ లభిస్తుండడం మనం చూస్తూనే ఉన్నాం.. సినిమాలలో కూడా ఛాన్స్ ఉంటే తప్పక ఏదో ఒక ఫోక్ సాంగ్ పెడుతున్నారు. కొన్ని ప్రైవేట్ ఫోక్ సాంగ్స్ కూడా మంచి ఆదరణ దక్కించుకుంటున్నాయి. అలాంటి వాటిలో అద్దాల మేడలున్నాయే..మేడల్లా మంచి చీరలున్నాయే.. సాంగ్ ఒకటి. ఈ మధ్య ఏ వేడుకలు జరిగిన ఈ సాంగ్ తప్పక వినిపిస్తూ ఉంది. గత రెండు మూడు నెలల నుండి ఈ సాంగ్ ఓ ఊపు ఊపుతుంది. పలువురు ఈ పాటకి డ్యాన్స్‌లు చేయడం, ఇంకొందరు రీల్స్ చేయడం వంటివి చేస్తున్నారు.

సంగీత ప్రియులు ఈ పాటని రిపీటెడ్ గా వింటున్న నేపథ్యంలో యూట్యూబ్‌లో ఈ పాట మిలియన్ల వ్యూస్‌తో దూసుకుపోతుంది. విజువల్స్ కూడా చాలా గ్రాండియర్‌గా ఉన్నాయి. మ్యూజిక్, కొరియోగ్రఫీ అంతా కుదిరింది. రాము రాథోడ్, లిఖిత ఈ పాటకి తమదైన స్టైల్‌లో స్టెప్పులు వేసి అలరించారు. మరోవైపు రాము ఈ పాటని రచించడమే కాకుండా సింగర్ ప్రభతో కలిసి ఆలపించారు. శేఖర్ కొరియోగ్రఫీ చేయగా, వాలి నిర్మించారు. కళ్యాణ్ కీస్ సంగీతం అందించారు. ఇప్పటి వరకు ఈ పాటకి 124 మిలియన్లకి పైగా వ్యూస్ దక్కాయి. ఇంత పాపులరైన ఈ పాటను ఎంత ఖర్చు పెట్టి తీశారు? ఆ తర్వాత.. అది హిట్టయ్యి ఎంత లాభాలు తెచ్చిందో తెలుసుకోవాలని చాలా మంది అనుకుంటారు. అయితే ఇటీవలే ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సింగర్ రామ్ రాథోడ్.. ఈ పాటకు మొత్తం 5 లక్షలు ఖర్చు పెట్టినట్లు తెలిపారు. కేవలం షూటింగ్ కోసం 3.5 లక్షల వరకు ఖర్చు కాగా.. మ్యూజిక్, ఇతర వాటి కోసం మరో 2 లక్షలు ఖర్చు అయిందని తెలిపారు. కాగా, సాంగ్ విడుదలై మంచి రెస్పాన్స్ వచ్చిన తర్వాత యూట్యూబ్ నుంచి దాదాపు 20 లక్షలు వరకు వచ్చినట్లు తెలిపారు. 2025 జనవరిలో విడుదలైన ఈ సాంగ్.. ఇప్పటి వరకు యూట్యూబ్ లో 124 మిలియన్ వ్యూస్ సొంతం చేసుకోగా, రానున్న రోజులలో మరింత పెరిగే అవకాశం ఉంది. వ్యూస్‌తో పాటు వారికి వచ్చే డబ్బు కూడా పెరుగుతుంది. ఈ పాటని రచించిన రాము రాథోడ్ గతంలో సొమ్మసిల్లి పోతున్నవే ఓ చిన్న రాములమ్మ అనే సాంగ్‌ని కూడా రచించి ఆలపించారు. దీనికి మంచి రెస్పాన్స్ వచ్చింది.

## కాజల్ ను చూస్తే మతిపోవాల్సిందే!



తొలిఅడుగు, సినిమా టాలీవుడ్ సీనియర్ స్టార్ హీరోయిన్ కాజల్ గురించి ఎంత చెప్పినా తక్కువే. లక్ష్మీ కళ్యాణం సినిమాతో వెండితెరకు పరిచయమైన ఈ బ్యూటీ మగధీర సినిమాతో ఓవర్ నైట్ స్టార్ హీరోయిన్ గా మంచి గుర్తింపు సంపాదించుకుంది. ఈ మూవీ తర్వాత ఈ ముద్దుగుమ్మకు వరసా ఆఫర్స్ క్యూ కట్టాయి. స్టార్ హీరోల సరసన అవకాశాలు అందుకొని, తన గ్లామర్ తో టాలీవుడ్ నే షేక్ చేసింది. ఇక ఇప్పటికీ కాజల్ అదే గ్లామర్ తో అందరినీ ఆకట్టుకుంటుంది. పెళ్లై ఓ బిడ్డకు తల్లైనా గ్లామర్ విషయంలో మాత్రం ఎక్కడా తగ్గలేదు కాజల్.

అందాల ముద్దుగుమ్మ కాజల్ ఎన్నో సినిమాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. గ్లామర్, నటనతో టాలీవుడ్, బాలీవుడ్, కోలీవుడ్ లో మంచి ఫేమ్ సంపాదించుకుంది. పెళ్లై ఓ బాబుకు జన్మనిచ్చిన తర్వాత కాజల్ సినిమాలకు కాస్త దూరమైంది. ఇక ఈ మధ్యనే ఈ బ్యూటీ సెకండ్ హిన్నింగ్స్ స్టార్ట్ చేసింది. గతంలో కంటే కాజల్ కు ఇప్పుడు అవకాశాలు తగ్గాయనే చెప్పాలి. ముఖ్యంగా టాలీవుడ్ లో ఈ అమ్మడుకు ఆఫర్స్ కరువు అయ్యాయి. దీంతో వచ్చిన ప్రతి చిన్న అవకాశాన్ని ఉపయోగించుకొని తన అభిమానులను ఎంటర్టైన్ చేస్తుంది కాజల్ అగర్వాల్. తెలుగులో మంచు విష్ణు కన్నప్ప సినిమాలో పార్వతి పాత్రలో కనిపించనుంది కాజల్. ఇవే కాకుండా పలు సినిమాల్లో కూడా ఈ నటి కీలక పాత్రల్లో కనిపించనున్నట్లు సమాచారం. అయితే తాజాగా ఈ ముద్దుగుమ్మ తన అందాలతో కుర్రకారు మతిపోగొట్టింది. ఈ నటి సల్మాన్ ఖాన్ సికిందర్ మూవీలో కీలక పాత్రలో నటిస్తుంది. ఈ క్రమంలోనే ఈఅమ్మడు, సికిందర్ ట్రైలర్ లాంఛ్ ఈవెంట్ కు అటెండ్ అయ్యింది. అక్కడ స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచింది. ఈ కార్యక్రమంలో కాజల్ అగర్వాల్ క్లీవేజ్ అందాలతో కనిపించి యూత్ కు చెమటలు పట్టించింది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. దీంతో ఓ బిడ్డకు జన్మనిచ్చినా కాజల్ అందం ఏమాత్రం తగ్గలేదంటున్నారు అభిమానులు.

## స్వయంభులో రామసేతు?



తొలిఅడుగు, సినిమా : ఫిక్షన్ కథలు తేలిగ్గా జనాల్లోకెళ్లిపోతాయి. వాటికి కాస్తంత మైథాలజీని కూడా జోడిస్తే ఇక విజయానికి ఢోకా ఉండదు. రీసెంట్‌గా వచ్చిన కార్తికేయ2, హను-మాన్, కల్కి సినిమాలే అందుకు నిదర్శనాలు. ప్రస్తుతం హీరో నిఖిల్ 'స్వయంభు' అనే ఓ ఫిక్షన్ సినిమా చేస్తున్నారు. ఇది నిఖిల్ కెరీర్‌లో హైబడ్జెట్ మూవీ అని తెలుస్తున్నది. సోషియో ఫాంటసీ ఫిక్షన్‌గా కొత్త దర్శకుడు భరత్ ఈ సినిమాను తెరకెక్కిస్తున్నాడు. ఠాగూర్ మధు నిర్మాత. ఈ సినిమా కథ విషయంలో ఓ ఆసక్తికరమైన విషయం వెలుగు చూసింది. అదేంటంటే.. 'స్వయంభూ' కథలో రామసేతు పాత్ర చాలా కీలకమట. రామాయణలో రావణ సంహారణార్థం వానరవీరులతో కలిసి సముద్రంపై రాముడు కట్టిన రామసేతు అవశేషాలు ఇప్పటికీ సముద్రగర్భంలో నిక్షిప్తమై ఉన్నాయి. ఇది శాస్త్రీయంగా నిరూపణ కూడా అయ్యింది. దానికి సంబంధించిన ఫొటోలు కూడా గూగుల్‌లో దర్శనమిస్తుంటాయి. దీనిపై పరిశోధనలు జరిగాయి. పుస్తకాలు కూడా వచ్చాయి. 'స్వయంభు' సినిమా కథలో ఈ రామసేతు కీలకం కానున్నదట. ఈ సన్నివేశాలను సీజీలో అద్భుతంగా చిత్రీకరించారట. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ వర్క్ జరుపుకుంటున్న ఈ సినిమాను మేలో కానీ జూన్‌లో కానీ విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

## అందుకే జాన్వీ కపూర్, అనన్య పాండేతో నటించాలని ఉంది..!





తొలిఅడుగు, సినిమా బాలీవుడ్ సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్ నటిస్తున్న చిత్రం 'సికందర్'. ఈ మూవీ ఈ నెల 30న విడుదల కానున్నది. మూవీ ప్రమోషన్స్‌లో సల్మాన్ పాల్గొంటున్నాడు. ఈ సందర్భంగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. యువ హీరోయిన్లు జాన్వీ కపూర్, అనన్య పాండేతో కలిసి పని చేయాలని కోరుకుంటున్నానని తెలిపాడు. అయితే, వయసు వ్యత్యాసం కారణంగా అందరూ తనను విమర్శించే ఛాన్స్ ఉందని వ్యాఖ్యానించారు. ఓ కార్యక్రమంలో సల్మాన్ మాట్లాడుతూ యువ హీరోయిన్లతో కలిసి పని చేసేది వారికి పెద్ద వేదిక, అవకాశాలు ఇవ్వడానికి మాత్రమేనన్నారు. తాను అనన్య, జాన్వీతో కలిసి పని చేయాలనుకుంటే తనను జనం ఇబ్బందిపడుతారని.. వయసు వ్యత్యాసం గురించి మాట్లాడుతారని.. అయినా వారితో కలిసి పని చేస్తానని చెప్పాడు. గతంలో చాలామంది నటులతో కలిసి ఏదైనా చేయాలని ఓ నిర్మాతకు సూచించాననని.. కానీ, ప్రస్తుత జనరేషన్ ఒకరితో ఒకరు కలిసి పని చేసేందుకు నిరాకరించినట్లు చెప్పాడు. మల్టీస్టారర్ సినిమాలు చేయడం సౌకర్యవంతంగా ఉంటుందని.. ఎందుకంటే అభిమానలంతా కలిసి వచ్చి సినిమాను హిట్ చేసినట్లుగా ఉంటుందన్నారు. తాము 100-200 రోజులు పని చేసిన సందర్భాలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం సల్మాన్ ఖాన్ నటిస్తున్న సికిందర్ మూవీని పెన్ స్టూడియో బ్యానర్‌పై సాజిత్ నదియవాలా నిర్మిస్తున్నారు. రష్మిక మందన్నా హీరోయిన్‌గా నటిస్తుండగా.. కాజల్ అగర్వాల్ కీలకపాత్రలో కనిపించనున్నది. ఏఆర్ మురుగదాస్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. అయితే, గత కొద్దిరోజుల ఈ మూవీలో రష్మికకు సల్మాన్ తండ్రిలా ఉన్నాడని, ఇద్దరి మధ్య 31 సంవత్సరాల ఏజ్ గ్యాప్ ఉందని పలువురు సోషల్ మీడియా వేదికగా కామెంట్స్ చేస్తున్నారు. ఇటీవల జరిగిన ట్రైలర్ లాంచ్ ఈవెంట్ ట్రోల్స్‌పై సల్మాన్ స్పందించాడు. ఏజ్ గ్యాప్ విషయంలో రష్మికు ఎలాంటి ఇబ్బంది లేదని.. ఆమె తండ్రికి కూడా లేని సమస్య మీకెందుకు అంటూ ప్రశ్నించారు. రష్మికకు పెళ్లయినా వదిలిపెట్టకుండా సినిమాలు చేస్తానని.. ఆమెకు కూతురు పుట్టినా ఆమెతో నటిస్తానంటూ ట్రోలర్స్‌కు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చాడు.

## కోచింగ్ సిబ్బంది కుదింపు..అభిషేక్, దిలీప్‌పై వేటు!



తొలిఅడుగు, ముంబై: భారత క్రికెట్ జట్టు కోచింగ్ సిబ్బందిని బీసీసీఐ కుదించనుందా? జూన్ నుంచి ఇంగ్లండ్‌తో మొదలుకాబోయే ఐదు టెస్టుల సిరీస్ నుంచి హెడ్‌కోచ్ గౌతం గంభీర్ స్టాఫ్‌లో పలువురు కోచ్‌లకు ఉద్వాసన పలుకనుందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తున్నది. జాతీయ మీడియాలో వస్తున్న కథనాల ప్రకారం.. ప్రస్తుతం గంభీర్ కోచింగ్ స్టాఫ్‌లో అసిస్టెంట్ కోచ్‌గా ఉన్న అభిషేక్ నాయర్‌తో పాటు ఫీల్డింగ్ కోచ్ దిలీప్‌పై వేటు పడే అవకాశం ఉన్నట్టు సమాచారం. శనివారం (మార్చి 29న) గువహటిలో జరుగబోయే బీసీసీఐ సమావేశంలో దీనిపై చర్చించనున్నట్టు తెలుస్తున్నది. బ్యాటింగ్ కోచ్‌గా ఇప్పటికే సితాన్షు కోటక్ ఉండగా అభిషేక్ అవసరం లేదన్న భావనలో బోర్డు ఉండగా దిలీప్ స్థానాన్ని మరో అసిస్టెంట్ కోచ్ రియాన్ డస్కటే నిర్వర్తించే అవకాశమున్నట్టు వినికిడి. మరి దీనికి గంభీర్ ఆమోదం తెలుపుతాడా? అనేది ఆసక్తికరం. కోచ్‌ల కుదింపుతో పాటు ఆటగాళ్ల సెంట్రల్ కాంట్రాక్టులపైనా ఈ సమావేశంలో చర్చ జరుగనున్నట్టు బోర్డు వర్గాలు తెలిపాయి.

## స్వియాటెక్‌కు షాక్.. అన్‌సీడెడ్ అలెగ్జాండ్ర సంచలనం



తొలిఅడుగు, మియామి: టెన్నిస్ ఉమెన్స్ సింగిల్స్ టాప్‌సీడ్ ఇగా స్వియాటెక్ (పోలండ్)కు మియామి ఓపెన్‌లో అనూహ్య షాక్ తగిలింది. ఐదుసార్లు గ్రాండ్‌స్లామ్ చాంపియన్ అయిన రెండో సీడ్ స్వియాటెక్‌కు టోర్నీ మహిళల సింగిల్స్ క్వార్టర్స్‌లో 2-6, 5-7తో అలెగ్జాండ్ర ఈల షాకిచ్చింది. 19 ఏండ్ల ఈ అన్‌సీడెడ్ ఫిలిప్పీన్స్ సంచలనం.. స్పెయిన్‌లోని రఫెల్ నాదల్ అకాడమీలో శిక్షణ పొందుతుండటం గమనార్హం. వైల్డ్ కార్డ్ ఎంట్రీ ద్వారా ఈ టోర్నీలోకి అడుగుపెట్టిన అలెగ్జాండ్ర.. స్వియాటెక్‌ను ఓడించి సెమీస్‌కు చేరుకుంది. ఇదే టోర్నీలో ఆమె ఒస్టపెంకొ, మాడిసన్ కీస్‌నూ చిత్తు చేయడం విశేషం. తద్వారా ఫిలిప్పీన్స్ నుంచి టెన్నిస్ ఆడుతూ గ్రాండ్‌స్లామ్ చాంపియన్‌ను ఓడించిన తొలి క్రీడాకారిణిగా ఆమె రికార్డులకెక్కింది. సెమీస్‌లో అలెగ్జాండ్రా.. జెస్సికా పెగులా (అమెరికా)తో తలపడనుంది. ఇదే టోర్నీ పురుషుల డబుల్స్‌లో ఆడిన భారత ఆటగాడు యుకీ బాంబ్రీ పోరాటం క్వార్టర్స్‌లోనే ముగిసింది. క్వార్టర్స్‌లో బాంబ్రీ-బోర్గ్స్ (పోర్చుగల్) ద్వయం.. 6-7 (1/7), 6-3, 2-10తో లాయిడ్ గ్లాస్‌పుల్-జులియన్ (యూకే) చేతిలో ఓడింది.

## రైజర్స్‌కు ఝలక్..లక్నో చేతిలో సన్‌రైజర్స్ ఓటమి



హైదరాబాద్, తొలిఅడుగు,: సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు చుక్కెదురైంది. గురువారం ఉప్పల్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో హైదరాబాద్ 5 వికెట్ల తేడాతో లక్నో చేతిలో ఓడింది. తొలుత శార్దుల్ ఠాకూర్(4-34) ధాటికి రైజర్స్ 20 ఓవర్లలో 190-9 స్కోరు చేసింది. హెడ్(47), అనికేత్(36), నితీశ్‌కుమార్(32) రాణించారు. లక్ష్యఛేదనలో లక్నో 16.1 ఓవర్లలో 193-5 స్కోరు చేసింది. నికోలస్ పూరన్(26 బంతుల్లో 70, 6ఫోర్లు, 6సిక్సులు), మార్ష్(31 బంతు ల్లో 52, 7ఫోర్లు, 2సిక్సులు) అర్ధసెంచరీలతో జట్టును గెలిపించారు. కమిన్స్(2-29) రెండు వికెట్లు తీశాడు. శార్దుల్‌కు 'మ్యాన్ ఆఫ ద మ్యాచ్' దక్కింది.పూరన్ వీరవిహారం: లక్ష్యఛేదనలో లక్నోకు మెరుగైన శు భారంభం దక్కలేదు. షమీ రెండో ఓవర్‌లోనే మార్క్మ(1).. కమిన్స్ క్యాచ్‌తో ఔటయ్యాడు. ఆ తర్వాత వచ్చిన పూరన్.. మార్ష్‌కు జతకలవడంతో అగ్నికి వాయువు తోడైనట్టైంది. వీరిద్దరూ రైజర్స్ బౌలర్లను అలవోకగా ఎదుర్కొంటూ పరుగులు కొల్లగొట్టారు. ముఖ్యంగా సూపర్ ఫామ్‌లో ఉన్న పూరన్ అయితే పూనకమొచ్చినట్టు ఊగిపోయాడు. సిమర్‌జీత్ 3వ ఓవర్‌లో ఓ ఫోర్, రెండు సిక్సులతో 17 పరుగులు పిండుకున్నాడు. మరో ఎండ్‌లో మిచెల్ కూడా సిక్సులు బాదడంతో లక్నో లక్ష్యం వైపు సాఫీగా సాగింది. అభిషేక్‌ను లక్ష్యంగా చేసుకున్న మార్ష్ ఒక ఫోర్ కొడితే పూరన్ రెండు సిక్సులు ఖాతాలో వేసుకున్నాడు. దీంతో పవర్‌ప్లే ముగిసేసరికి లక్నో వికెట్ నష్టానికి 77 పరుగులు చేసింది. సిక్స్‌తో 18 బంతుల్లో అర్ధసెంచరీ పూర్తి చేసుకున్న పూరన్.. అదే ఊపులో సిక్స్, ఫోర్ దంచాడు. ఇన్నింగ్స్ టాప్‌గేర్‌లో దూసుకెళుతున్న సమయంలో బౌలింగ్‌కు వచ్చిన కమిన్స్.. పూరన్‌ను ఎల్బీ చేసి రెండో వికెట్‌కు 116 పరుగుల భాగస్వామ్యానికి బ్రేక్ వేశాడు. తన తర్వాతి ఓవర్లో కమిన్స్.. మార్ష్‌నూ పెవిలియన్‌కు పంపాడు. కానీ అప్పటికే లక్నో విజయం దాదాపు ఖాయమైంది. బదోని (6), పంత్ (15) వెనుదిరిగినా గత సీజన్ దాకా హైదరాబాద్‌కు ఆడిన అబ్దుల్ సమద్ (8 బంతుల్లో 22 నాటౌట్, 2 ఫోర్లు, 2 సిక్సర్లు), డేవిడ్ మిల్లర్ ( 13 నాటౌట్) అండతో లక్నోను విజయతీరాలకు చేర్చాడు.

## తెలంగాణకు రెండు స్వర్ణాలు




తొలిఅడుగు, ఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీ వేదికగా జరుగుతున్న 2వ ఖేలో ఇండియా పారా గేమ్స్‌లో గురువారం తెలంగాణ రెండు స్వర్ణాలతో సత్తా చాటింది. పారా టేబుల్ టెన్నిస్ (టీటీ) ఈవెంట్‌లో రాష్ట్రానికి చెందిన క్రీడాకారిణులు విజయదీపిక, నిషా బంగారు పతకాలతో మెరిశారు. గురువారం టీటీ క్లాస్-8 ఈవెంట్ ఫైనల్‌లో నిషా ఇన్నాని.. 3-1తో సవిత (కర్నాటక)పై విజయం సాధించి స్వర్ణం గెలుచుకుంది. క్లాస్-4 విభాగంలో గంగపట్నం విజయదీపిక.. 3-0తో ఉషా రాథోడ్ (గుజరాత్)పై గెలిచి పసిడి నెగ్గింది. ఈ క్రీడల్లో తెలంగాణ నాలుగు స్వర్ణాలు, ఒక రజతం, రెండు కాం స్యాలతో ఏడు పతకాలు సాధించి పాయింట్ల పట్టికలో 11వ స్థానంలో నిలిచింది.

## రీతికాకు రజతం.. కాంస్యాలు గెలిచిన ముస్కాన్, మాన్సీ

అమ్మాన్ (జోర్డాన్): ఏషియన్ రెజ్లింగ్ చాంపియన్‌షిప్స్‌లో తొలిఅడుగు, మహిళా రెజ్లర్లు దుమ్మురేపారు. గురువారం ఇక్కడ జరిగిన మహిళల 76 కిలోల విభాగంలో యువ రెజ్లర్ రీతికా హుడా రజతం దక్కించుకోగా 59 కిలోల కేటగిరీలో ముస్కాన్, 68 కిలోల విభాగంలో మాన్సి కాంస్యాలు నెగ్గి భారత్‌కు ఒకే రోజు మూడు పతకాలు అందించారు. 22 ఏండ్ల రీతికా.. సెమీస్‌లో 10-0తో జపాన్ రెజ్లర్ నొడొక్ యమమొటొను మట్టి కరిపించి పసిడి పోరుకు అర్హత సాధించింది. హోరాహోరిగా జరిగిన ఫైనల్ పోరులో రీతికా.. 6-7తో కిర్గిస్థాన్ రెజ్లర్ ఐపెరి మెడెట్ చేతిలో ఓటమిపాలై రజతంతో సరిపెట్టుకుంది. ఇక ముస్కాన్.. ఆరంభ బౌట్‌లో అరియన్ (ఫిలిప్పీన్స్)ను ఓడించి క్వార్టర్స్ చేరింది. క్వార్టర్స్‌లో ఆమె.. జపాన్ రెజ్లర్ సకురా ఒనిషి చేతిలో ఓడినా రెపిచేజ్ ద్వారా కాంస్య పోరుకు దూసుకెళ్లింది. కీలక పోరులో ముస్కాన్.. 4-0తో అల్టిజిన్ (మంగోలియా)ను ఓడించి కాంస్యం సాధించింది. కాంస్య పోరులో మాన్సి.. 12-2తో ఇరినా కజ్యులినా (కజకిస్థాన్)పై టెక్నికల్ సుపిరియారిటీతో గెలిచి పతకం సొంతం చేసుకుంది.

